తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం


స్టేట్ రౌండప్
STATE ROUNDUP

ప్రజాజ్యోతి తెలంగాణ గురువారం 04-04-2024 

## ఫోన్ ట్యాపింగ్‌లో కాంగ్రెస్ నేతలకు కేటీఆర్ నోటీసులు



హైదరాబాద్,ఏప్రిల్3: ఫోన్ ట్యాపింగ్ విషయంలో తనపై తప్పుడు ఆరోపణలు చేసిన మంత్రి కొండా సురేఖతోపాటు మరో ఇద్దరు కాంగ్రెస్ నేతలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరువునష్టం దావా వేశారు. తన ప్రతిష్ఠకు భంగం కలిగించే విధంగా ప్రకటనలు చేసినందుకు క్షమాపణలు చెప్పాలని, లేకుంటే న్యాయపరమైన చర్యలకు సిద్ధంగా ఉండాలని కాంగ్రెస్ నాయకులను హెచ్చరించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మంత్రి సురేఖతోపాటు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నేత కేకే మహేందర్ రెడ్డికి కేటీఆర్ నోటీసులు పంపించారు.




## ఖమ్మం కాంగ్రెస్‌లో
# ఎంపీ టికెట్ ముసలం

### టిక్కెట్ చిక్కుముడి విప్పేదెలా
### సీటు కోసం ముగ్గురు మంత్రుల పట్టు
### ఎటూ తేలని ఖమ్మం ఎంపి పంచాయితీ

**ఖమ్మం కాంగ్రెస్‌లో ఎంపీ టికెట్ ముసలం పుట్టించింది. జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు తమ కుటుంబసభ్యులకు టికెట్ ఇప్పించుకొనేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. దీంతో జిల్లాకు చెందిన ఇతర కాంగ్రెస్ నేతలు గుర్రుగా ఉన్నారు. ఎంపీ సీటు కూడా మంత్రుల కుటుంబాలకే ఇస్తే ఇక తమ పరిస్థితి ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఇలా ఖమ్మం లోక్‌సభ సీటుకు కాంగ్రెస్ అభ్యర్థి ఎంపిక విషయమై పీటముడి పడింది. ఇది తేలడానికి మరికొంత సమయం పట్టే అవకాశం ఉంది. పార్టీలో చేరే సమయంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ఇచ్చిన హామీ మేరకు ఆయన సోదరుడికి టికెట్ ఇవ్వాలని కొందరు, ప్రభుత్వంలో ముఖ్య స్థానాల్లో ఉన్న వారి కుటుంబ సభ్యులకు కాకుండా వేరొకరికి అవకాశమివ్వాలని మరికొందరు ప్రతిపాదిస్తున్న నేపథ్యంలో ఈ సీటుపై నిర్ణయం తీసుకోవడానికి మరో ఐదారు రోజులు పట్టవచ్చని తెలుస్తోంది.**

ఖమ్మం,ఏప్రిల్3: సోమవారం జరిగిన కాంగ్రెస్ ఎన్నికల కమిటీ (సీఈసీ) సమావేశానికి రాహుల్ గాంధీ హాజరుకాకపోవడంతో ఆయనతో చర్చించిన తర్వాత తుది నిర్ణయం తీసుకోనున్నారు. కరీంనగర్, హైదరాబాద్ లోక్‌సభ స్థానాలకు అభ్యర్థుల విషయమై దాదాపు నిర్ణయానికి వచ్చినా.. ఖమ్మం అభ్యర్థి ఎంపిక ప్రభావం కరీంనగర్ అభ్యర్థిపై పడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్‌కు పార్టీ జిల్లా అధ్యక్షుడు షమీర్ ఉల్లా పేరును ఖరారు చేసినట్లు సమాచారం. కరీంనగర్ స్థానానికి పలువురు పోటీ పడినా మొదటి నుంచీ రేసులో ఉన్న ప్రవీణ్‌రెడ్డి, వెలిచాల రాజేందర్‌రావుల పేర్లే తుది పరిశీలనకు వచ్చినట్లు తెలిసింది. అసెంబ్లీ ఎన్నికల్లో హుస్నాబాద్ సీటును పొన్నం ప్రభాకర్‌కు ఇచ్చినప్పుడు ప్రవీణ్‌రెడ్డికి ఎంపీగా పోటీకి

మిగతా 2లో..

## ఎన్నికల కోడ్‌తో ఆగిన
# పథకాలు

### ఎన్నికలయ్యాక ఇందిరమ్మ ఇళ్లు అందచేత
### పినపాక సమావేశంలో కాంగ్రెస్ అభ్యర్థి బలరామ్

భద్రాద్రి కొత్తగూడెం,ఏప్రిల్3: లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమల్లో ఉందని అందువల్ల కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలుకు కొంత సమయం పడుతుందని మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ అన్నారు. ఎన్నికల కోడ్ అయిపోగానే పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లను పంపిణీ చేస్తామని బలరాం నాయక్ అన్నారు.

మిగతా 2లో..



## దేశంలో మోడీ నియంతృత్వాన్ని
# అడ్డుకుందాం

### వరంగల్ లో కడియం కావ్యకు మద్దతు ఇవ్వండి
### సీపీఐ నాయకులను కోరిన రేవూరి, కడియం శ్రీహరి

హనుమకొండ,ఏప్రిల్3: దేశంలో రాజ్యాంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతూ, ప్రశ్నించే గొంతుకలను అణిచివేస్తూ నియంతృత్వ పాలనను కొనసాగించిన నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని కాంగ్రెస్ వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి, ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు.

మిగతా 2లో..



## రోహింగ్యాలకు అడ్డాగా
# తెలంగాణ

### మైనార్టీలకోసం ఉత్తమ్ వ్యాఖ్యలు
### మండిపడ్డ నిజామాబాద్ ఎంపి అర్వింద్



నిజామాబాద్,ఏప్రిల్3: రోహింగ్యాలకు తెలంగాణను అడ్డాగా మార్చాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అనుకుంటున్నారని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ అన్నారు. కేంద్రం అమలు చేసిన సీఏఏ, ఎన్ఆర్సీ చట్టాన్ని రాష్ట్రంలో అమలు చేయబోమని ఉత్తమ్ అధికారికంగా ఎలా ప్రకటిస్తారని ప్రశ్నించారు. కేవలం మైనార్టీ ఓట్ల కోసం కాంగ్రెస్ నేతలు సహనం కోల్పోయి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. మత విద్వేషాలు

మిగతా 2లో..

## రోహింగ్యాలకు అడ్డాగా

# తెలంగాణ

మొదటిపేజీ తరువాయి..

రెచ్చగొట్టేలా ఉత్తమ్ వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ నేతలు రాజ్యాంగాన్ని అవమానించేలా మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. బుధవారం నాడు బీజేపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ...తెలంగాణలో ఆర్టికల్ 786 తీసుకువచ్చే యోచనలో ఉన్నారా అని ప్రశ్నించారు.

మంత్రి పదవిలో ఉండి ఉత్తమ్ ఈ తరహా వ్యాఖ్యలు ఎలా చేస్తారని నిలదీశారు. సత్వరమే ఆయన తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

గతంలో బోధన్‌ను దొంగ పాస్‌పోర్టులకు అడ్డాగా మాజీ సీఎం కేసీఆర్ మార్చారని విరుచుకుపడ్డారు. ఉత్తమ్ గడ్డం పెంచినంత మాత్రాన సెక్యులరిజం కాదని.. అసలైన సెక్యులర్ పార్టీ బీజేపీ మాత్రమేనని ఎంపీ అర్వింద్ అన్నారు.

## ఖమ్మం కాంగ్రెస్‌లో

# ఎంపీ టికెట్ ముసలం



మొదటిపేజీ తరువాయి..

అవకాశం ఇస్తామని పార్టీ హామీ ఇచ్చింది. ఈ మేరకు ఆయన పేరునే ఖరారు చేసినా, ఖమ్మం అభ్యర్థి ఎవరో తేలిన తర్వాత సామాజిక సమీకరణాలను కూడా పరిగణనలోకి తీసుకొని కరీంనగర్ అభ్యర్థిని ఎంపిక చేస్తారని పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఇతర పార్టీల నుంచి వచ్చినవారికి టికెట్లు ఇచ్చారని, ఇప్పుడు కూడా అదే జరిగితే తాము ఎప్పటికీ ఇలాగే ఉండాలా? అని పాత కాంగ్రెస్ నేతలు ప్రశ్నిస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లోనూ అదే పంథాను అనుసరించడం పార్టీకి మంచిది కాదని సూచిస్తున్నట్లు తెలిసింది. ఇవన్నీ పరిగణనలోకి తీసుకున్న కాంగ్రెస్ హైకమాండ్ కూడా ఈ ముగ్గురికి కాకుండా ఈసారి వేరే వ్యక్తికి ఇవ్వడమే సరైన నిర్ణయమని భావిస్తున్నట్లు సమాచారం. ఖమ్మం ఎంపీ అభ్యర్థిత్వంపై నేడో, రేపో, తుది నిర్ణయం తీసుకోనుంది. రాష్ట్రంలోనే చైతన్యవంతమైన ఓటర్లు ఉన్న ఖమ్మం జిల్లాలో ఎంపీ సీటు కోసం మహామహులు పోటీపడుతున్నారు. తమ వారికి టికెట్ ఎలాగైనా ఇప్పించుకోవాలని జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు ప్రయత్నిస్తున్న విషయం తెలిసిందే. ఈ సీటు విషయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తన భార్య నందిని కోసం, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తన సోదరుడు ప్రసాద్ రెడ్డి కోసం, మరో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తన కుమారుడి కోసం పోటీపడుతున్నారు. అయితే.. తమకు అందిన అభ్యర్థుల జాబితాను పరిశీలించిన కాంగ్రెస్ అధిష్టానానికి.. ఖమ్మం అభ్యర్థి ఎంపిక కొంత ఇబ్బందికరంగా మారినా.. అంతిమంగా సామాజిక సమీకరణల ఆధారంగా టిక్కెట్ కేటాయించాలనే నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. ముగ్గురు మంత్రులలో ఏ ఒక్క కుటుంబానికి సీటు కేటాయించినా అంతర్గతంగా పార్టీ ప్రయోజనాలకు భంగం వాటిల్లే ప్రమాదం ఉందని భావించిన అధిష్టానం, ప్రత్యామ్నాయ అభ్యర్థుల పేర్లను పరిశీలిస్తున్నట్టు తెలుస్తోంది. రాజకీయంగా ఇప్పటికే మంత్రి పదవులను అనుభవిస్తున్న వారి కుటుంబాలకు ఎంపీ టిక్కెట్ కేటాయించడం వల్ల సాధారణ ఓటర్లకు తప్పుడు సంకేతాలు వెళ్తాయని ఏఐసీసీ పెద్దలు భావిస్తున్నట్టు సమాచారం. ఈ నేపథ్యంలో ఎలాంటి విమర్శలకు తావు లేకుండా సామాజిక సమీకరణల ఆధారంగా నిర్ణయం తీసుకోవాలని నిర్ణయించినట్లు తెలిసింది. ఖమ్మం ఎంపీ అభ్యర్థి ఎంపిక విషయంలో ఇంతకాలం ఆలస్యం కావడానికి కూడా ఇదే కారణమని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

దాదాపు గత నాలుగు దశాబ్దాల కాలంగా ఖమ్మం ఎంపీ స్థానంతోపాటు ఆ పరిధిలో ఉన్న అసెంబ్లీ స్థానాలలో సైతం ఓసీలకు, ఎస్సీలకు, ఎస్టీలకు ప్రాతినిధ్యం వహించే అవకాశం దక్కింది. అయితే.. ప్రాతినిధ్యం విషయంలో తమకు ఇంత వరకూ ఏ మాత్రం న్యాయం జరగలేదన్న తీవ్ర అసంతృప్తి బీసీల్లో నెలకొంది. ఈ నియోజకవర్గంలో మొత్తం 16 లక్షలకు పైగా ఓటర్లు ఉండగా.. అందులో దాదాపు 9 లక్షలు బీసీ ఓటర్లున్నారు. ఈ నేపథ్యంలో ఖమ్మం పార్లమెంట్ స్థానానికి దరఖాస్తు చేసుకున్న బీసీ అభ్యర్థుల పేర్లను అధిష్టానం క్షుణ్ణంగా పరిశీలించినట్టు తెలిసింది. అందులో యాదవ సామాజిక వర్గానికి చెందిన నాగ సీతారాములు పేరును పలువురు సీనియర్ నేతలు సూచించినట్టు సమాచారం. ఖమ్మం ఎంపీ నియోజకవర్గ పరిధిలో మూడున్నర లక్షలకుపైగా యాదవ ఓటర్లు ఉండడంతోపాటు ఆయన వివాదరహితుడని, పార్టీని అంటిపెట్టుకుని పని చేస్తున్నాడని, అతనిపై అధిష్టానం సానుకూలంగా ఉన్నట్టు తెలుస్తోంది. రేపు జరగనున్న సీఈసీ సమావేశంలో అతని అభ్యర్థిత్వాన్ని ఖరారు చేయనున్నట్లు ఏఐసీసీ వర్గాల ద్వారా తెలిసింది. ఖమ్మం లోక్‌సభ సీటుకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సతీమణి నందిని, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోదరుడు ప్రసాద్‌రెడ్డి, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కుమారుడు యుగంధర్‌తో పాటు పారిశ్రామికవేత్త రాజేంద్రప్రసాద్ తదితరులు పోటీపడ్డారు. ప్రభుత్వంలోని ముఖ్యుల కుటుంబ సభ్యులను మినహాయిస్తే బాగుంటుందనే చర్చ నేపథ్యంలో మాజీ ఎంపీ సురేందర్‌రెడ్డి కుమారుడు రఘురామిరెడ్డి పేరు తెరపైకి వచ్చింది. మొదటి నుంచీ కాంగ్రెస్‌లో ఉండి రాజకీయంగా గుర్తింపు పొందిన కుటుంబం కావడంతో ఈయన పేరును ప్రతిపాదిస్తున్నట్లు తెలిసింది. ఇందుకు రాష్ట్రంలోని ముఖ్యనేత కూడా సానుకూలత వ్యక్తం చేసినట్లు సమాచారం. పొంగులేటికి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ గురించి సోమవారం నాటి సీఈసీ సమావేశంలో కమిటీ ఛైర్మన్ హరీష్ చౌధరి ప్రస్తావించినట్లు తెలుస్తోంది. పొంగులేటి పార్టీలో చేరే సమయంలో హామీ ఇచ్చిన మేరకు సీట్లు ఇవ్వలేకపోయామని, ఆయన రావడం వల్లే మరికొందరు కూడా పార్టీలో చేరారనే అభిప్రాయాన్ని వ్యక్తం చేసినట్లు తెలిసింది. నందిని, ప్రసాదరెడ్డిల అభ్యర్థిత్వాల విషయమై కూలంకషంగా చర్చించినా.. రాహుల్‌గాంధీతో చర్చించిన తర్వాత ఖరారు చేయాలని నిర్ణయించారు. ముఖ్యనేతల కుటుంబ సభ్యులకు కాకుండా వేరే వారికి ఇవ్వాలనుకుంటే రఘురామిరెడ్డి పేరే ప్రధానంగా ఉండే అవకాశం ఉందని, మరో సామాజికవర్గానికి సీటు కేటాయించే అవకాశమూ లేకపోలేదని పార్టీ సీనియర్ నాయకుడొకరు తెలిపారు.

కరీంనగర్ లోక్‌సభకు ప్రవీణ్‌రెడ్డి పేరును దాదాపు ఖరారు చేసినా ఖమ్మం పీటముడి వీడే వరకు ప్రకటించే అవకాశం లేదని తెలిసింది. ఖమ్మంలో ప్రసాద్‌రెడ్డి లేదా రఘురామిరెడ్డికి ఇస్తే కరీంనగర్ అభ్యర్థి ఎంపికపై మళ్లీ చర్చ జరిగే అవకాశం ఉంది. హైదరాబాద్ అభ్యర్థిని కూడా ఆ రెండు స్థానాలతో పాటే ప్రకటించ వచ్చని భావిస్తున్నారు. ఈ నెల ఆరున తుక్కుగూడ బహిరంగసభలో పాల్గొనడానికి రాహుల్‌గాంధీ రానున్నందున ఆ రోజు ఖమ్మం అభ్యర్థిత్వంపై ఆయనతో చర్చించే అవకాశం ఉన్నట్లు సమాచారం.

## కాంగ్రెస్, బిఆర్ఎస్‌ల టామ్ అండ్ జెర్రీ గేమ్

**మండిపడ్డ బీజేపీ ఎంపి లక్ష్మణ్**
**ఫోన్‌ట్యాపింగ్ సిబిఐకి అప్పగించాలని డిమాండ్**

హైదరాబాద్,ఏప్రిల్3: కాంగ్రెస్ , బీఆర్ఎస్ పార్టీలు టామ్ అండ్ జర్రీలా నాటకీయంగా కొట్లాడుతున్నాయని బీజేపీ రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్ వ్యాఖ్యలు చేశారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ... ప్రధాని నరేంద్రమోదీకి పెరుగుతున్న ఆదరణ చూసి ఈ విధంగా కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. నరేంద్రమోదీ 10 ఏండ్ల పాలన అభివృద్ధిపై చర్చ లేకుండా కుట్రలు చేస్తున్నారన్నారు. కాళేశ్వరం, ధరణి, ఇప్పుడు ఫోన్ ట్యాపింగ్ లాంటి పతాక శీర్షికలో వచ్చేలా రేవంత్ రెడ్డి కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. 2014 నుంచి 2023 వరకు ప్రైవేట్ వ్యక్తులు, రాజకీయ నాయకులు ఫోన్స్ ట్యాప్ చేయడం రిటైర్ పోలీస్ అధికారి చేసినవన్నారు. దేశ భద్రత, వ్యక్తిగత భద్రతకు సంబంధించిన అంశం ఇది అని పేర్కొన్నారు. 2018, 2019 జరిగిన ఎన్నికలు దుబ్బాక, హుజురాబాద్, మునుగోడు ఎన్నికల సందర్భంగా ఫోన్ ట్యాపింగ్ జరిగిందని బయటకు వస్తున్నాయన్నారు. తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం పెను దుమారాన్నే రేపుతోంది. దీనిపై కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల మధ్య ఇప్పటికే మాటల తూటాలు పేలుతున్నాయి. ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడం కంటే ఈ కేసు దర్యాప్తు సీబీఐకి అప్పగిస్తే మంచిదని బిజెపి సూచిస్తోంది. నాంపల్లిలోని బీజేపీ కార్యాలయంలో మాట్లాడిన ఎంపీ లక్ష్మణ్...' ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు విమర్శలు చేసుకుంటున్నారు. ఈ సందర్భంగా గత ఎన్నికల్లోనే కాకుండా అంతకు ముందు జరిగిన ఉపఎన్నికల్లో కూడా ట్యాపింగ్ జరిగినట్టు వార్తలు వస్తున్నాయి. అన్నింటిపై సమగ్ర దర్యాప్తు చేయకుండా కావాల్సిన వాళ్లను తప్పించడానికి సీఎం రేవంత్ రెడ్డి ప్రయత్నాలు చేస్తున్నారు. నిందితుల అందరిపై ఒకే విధంగా దృష్టి పెట్టడం లేదు. అందుకే ఈ కేసును సీబీఐకి అప్పగించాలని మేం కోరుతున్నాం. టామ్ అండ్ జెర్రీ మాదిరిగా కొట్టకుంటున్న కాంగ్రెస్, బీఆర్ఎస్ ్గ÷ట్‌పై ప్రజలకు నమ్మకం లేదన్నారు. రేవంత్ రెడ్డికి ఈ కేసుపై చిత్త శుద్ధి ఉంటే సీబీఐకి అప్పగించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే బీఆర్ఎస్‌పై కాంగ్రెస్ చాలా ఆరోపణలు చేసిందని దేనిపై కూడా ఇంత వరకు చర్యలు తీసుకున్న దాఖలాలు లేవన్నారు. ఇప్పుడు కూడా ఎన్నికల కోసం ఇరుపార్టీలు డ్రామాలు ఆడుతున్నాయని ఆరోపించారు.

## ఎన్నికల కోడ్‌తో ఆగిన

# పథకాలు

మొదటిపేజీ తరువాయి..

బుధవారం నాడు మణుగూరులో పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అధ్యక్షతన కాంగ్రెస్ కార్యకర్తలకు పార్లమెంట్ ఎన్నికలపై దిశా నిర్దేశర చేశారు. ఈ సందర్భంగా బలరాం నాయక్ మాట్లాడుతూ... అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ హామీ ఇచ్చిన 6 గ్యారెంటీ పథకాల్లో ఐదు పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. బీఆర్ఎస్ 10 ఏళ్లు అధికారంలో ఉన్న నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి చేయలేదని మండిపడ్డారు. పులుసుబొంత ప్రాజెక్ట్ నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని అన్నారు. తాను ఎంపీగా ఉన్నప్పుడు పినపాక నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు చేశానని తెలిపారు. మళ్లీ తనను ఎంపీగా గెలిపించాలని నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని తెలిపారు. గుండాలలో రెండు బొగ్గుబావులు, ఐటీసీలో చెప్పుల ఫ్యాక్టరీ కోసం కృషి చేస్తానని తెలిపారు. స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తానని పోరిక బలరాం నాయక్ అన్నారు.

## దేశంలో మోడీ నియంతృత్వాన్ని

# అడ్డుకుందాం

మొదటిపేజీ తరువాయి..

బుధవారం స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరితో కలిసి హనుమకొండ బాల సముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయానికి విచ్చేసి ఇండియా కూటమిలో ఉన్న సీపీఐ మద్దతు కోరుతూ సీపీఐ రాష్ట్ర, జిల్లా నాయకులను కలిశారు. ఈ సందర్భంగా రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత గత పదేళ్లలో దేశ ఆర్థిక వనరులను కార్పొరేట్, పెట్టు బడి దారులకు దోచి పెట్టడమే పనిగా పెట్టుకున్నారని, హిందూత్వ వాదం పేరుతో ప్రజల మధ్య విద్వేషాలు సృష్టిస్తున్నారని అన్నారు. తమ మాట వినని వారిపై సీబీఐ, ఈడీ, ఐటీ లాంటి సంస్థలను ప్రయోగిస్తూ ప్రశ్నించే గొంతులు లేకుండా చేస్తున్నారని, మరోవైపు దళితులు, మైనారిటీ వర్గాలపై దాడులు పెరిగాయని అన్నారు.ఈ క్రమంలోనే దేశంలో కాంగ్రెస్, సీపీఐ, సీపీఎంలతో సహా ప్రాంతీయ పార్టీలతో కలిసి ఇండియా కూటమిగా



ఏర్పడడం జరిగిందన్నారు. ఈ రోజు కూటమి అభ్యర్థిగా కాంగ్రెస్ నుండి పోటీ చేస్తున్న విద్యావంతురాలు కడియం కావ్యకు మద్దతు కోసం సీపీఐ, సీపీఎం నాయకులను కోరడం జరుగుతున్నదని చెప్పారు. కడియం శ్రీహరి ఉమ్మడి వరంగల్ జిల్లాలో సీనియర్ రాజకీయ నాయకులుగా ఎమ్మెల్యే, ఎంపీ, డిప్యూటీ సీఎం గా పని చేశారని, కొందరు స్వార్థ పరులే ఆయనపై విమర్శలు చేస్తున్నారని అన్నారు. మంద క్రిష్ణ లాంటి వ్యక్తి తన వర్గ ప్రయోజనాల కోసం పోరాడకుండా బీజేపీకి ఏజెంట్‌గా మారి మాదిగలకు ద్రోహం చేయాలని చూస్తున్నాడని విమర్శించారు. దళితులు, మైనార్టీలపై దాడులు చేసే బీజేపీకి వంత పాడుతూ మతతత్వ వాదాన్ని పెంచుతున్నాడని అన్నారు. మరోవైపు బీఆర్ఎస్ నాయకులు కూడా బీజేపీ కే పరోక్షంగా మద్దతు తెలుపుతూ కడియం పై విమర్శిస్తున్నారని అన్నారు. అలాగే రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడే వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయని, కేసీఆర్ పైత్యం వల్లే కాళేశ్వరం రీడిజైనింగ్ జరిగి పనికి రాకుండా పోయిందని అన్నారు. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ముందుకు సాగుతామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు ఈ సందర్భంగా కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు తెలిపారు. బీజేపీ పాలనలో గడిచిన పదేళ్లలో పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలతో పాటు నిత్యావసర వస్తువుల ధరలను పెంచి సామాన్య ప్రజల జీవితాలపై పెనుభారం మోపారని అన్నారు. తమ ప్రధాన లక్ష్యం బీజేపీ ఓటమే నని బీజేపీకి వంత పాడుతున్న బీఆర్ఎస్ ను కూడా పార్లమెంటు ఎన్నికలలో ఓడిస్తామని అన్నారు. ఇండియా కూటమి అభ్యర్థిగా కడియం కావ్య గెలిస్తేనే విభజన హామీలైన బయ్యారం ఉక్కు, కాజీపేట రైల్వే పరిశ్రమలు సాధ్యమని అన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. విజయ సారథి,ఎన్. జ్యోతి,మాజీ ఎమ్మెల్యే సిహెచ్ రాజారెడ్డి, హనుమకొండ, వరంగల్ జిల్లాల కార్యదర్శులు కర్రె బిక్షపతి, మేకల రవి, మాజీ జిల్లా కార్యదర్శి సిరబోయిన కరుణాకర్, నాయకులు పంజాల రమేష్, ఆదరి శ్రీనివాస్, షేక్ బాష్ మియా, పి. సుగుణమ్మ, తోట బిక్షపతి, మ్దదెల ఎల్లేష్, బీఆర్ లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 3.** జిల్లాలోని భిక్కనూర్ మండలం పెద్ద మల్లారెడ్డి గ్రామ పంచాయతీ కార్యాలయంలో దొడ్డి కొమురయ్య 97 జయంతిని బుధవారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది, కామారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రోళ్ల స్వామి, గ్రామ అధ్యక్షుడు చిట్కూరి మైపాల్, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరవీరుడు భూమికోసం, బానిస సంకెళ్ళ విముక్తి కోసం పోరాడిన వీరుడు దొడ్డి కొమురయ్య 97 వ జయంతి వేడుకలను గ్రామ పంచాయతీ కార్యాలయం సిబ్బంది , కుల పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా పూలమాలవేసి నివాళులర్పించారు.

# ఎమ్మెల్యేకు సేవాఘడ్ మహాదీక్ష ఆహ్వానపత్రము అందజేత



**ఎల్లారెడ్డి ఏప్రిల్ 03 ( ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డి మండలం సోమిర్యాగడి తండాలోని సేవాఘడ్ మందిరం వద్ద రేపు నిర్వహించనున్న మహాదీక్ష ఆహ్వాన పత్రికను బుధవారం సేవాలాల్ మాలాదారులు ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు సాయంత్రం శ్రీ ప్రేమ్ సింగ్ మహారాజ్ ని ఎల్లారెడ్డి పట్టణంలోని శివాజీ చౌక్ నుండి భారీ ర్యాలీతో తండాలోని సేవాఘడ్ ఆలయానికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల పరిధిలోని గిరిజనులు, సేవాలాల్ మాలాదారులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో సోమర్యాగడి తండాకు చెందిన సేవాలాల్ మాలాదారులు, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ఉన్నారు.

# నిజాం పాలనకు వ్యతి రేకంగా పోరాడిన వీరుడు 'దొడ్డికొమరయ్య'



**మల్కాజిగిరి, ఏప్రిల్ 3, (ప్రజాజ్యోతి):** తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమరయ్య కురుమ 97వ జయంతిని బుధ వారం మల్కాజిగిరి చౌర స్తాలో కురుమ సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆ సం ఘం మల్కాజిగిరి నియో జకవర్గం అధ్యక్షులు జోగు వెంకటేష్ కురుమ, ప్రధాన కార్యదర్శి మిరియాల రామ చంద్రయ్య కురుమ ఆధ్వర్యంలో ఈ కార్యక్ర మం జరిగింది. ఈ కార్య క్రమానికి హాజరైన కురు మ సంఘం రాష్ట్ర ఉపా ధ్యక్షులు వగ్గు చంద్ర శేఖర్ రావు కురుమ,జంట నగరాల ఉపాధ్య క్షులు చేగూరి రాంమోహన్ కురుమ తదితరులు దొడ్డి కొమరయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనం గా నివాళు లర్పించారు. అనంతరం వారు మాట్లా డుతూ..నిజాం పాలనకు ఎదురోడ్డి పోరాడిన వీరు డు దొడ్డి కొమురయ్య అన్నారు. ఆనాడు ప్రజల లో చైతన్యం తీసుకుని రావడంలో ఆయన కీలక పాత్ర పోషించారని తెలి పారు. దొడ్డి కొమరయ్య జీవిత ఆశయాలను భావితరానికి అందించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందన్నారు. దొడ్డి కొమ రయ్య జీవిత చరిత్రను పాఠ్యాంశంగా చేర్చాలని, జయంతి, వర్ధంతి కార్య క్రమాలను అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం మల్కా జిగిరి కమిటీ నాయకులు వగ్గు మురళీకృష్ణ కురుమ, ఇరుమల్ల మల్లేష్ కురుమ, జోగు కుమార స్వామి కురుమ, కాను గంటి పరంధాములు కురుమ, పేర్నే ఆంజనే యులు కురుమ, జోగు శ్రీనివాస్ కురుమ, చేగూరి వెంకటేష్ కురుమ, కాష నగేష్ కురుమ గుంటి భీమ్రాజు కురుమ, దయ్యాల రవికుమార్ కురుమ, జోగిని పర్వతా లు కురుమ, నవీన్ కుమా ర్ కురుమ, రమేష్ కురు మ, సిద్ధులు కురుమ, సత్యనారాయణ కురుమ మరియు బీసీ కులాల ఐక్యవేదిక అధ్యక్షులు కామల్ల ఐలన్న, ఉపాధ్య క్షులు కరణం గోపి, రమేష్ గౌడ్, కోశాధికారి అప్పాల శ్రీనివాస్, బీసీ నాయకు లు జీడి నవీన్ గౌడ్, వాస గోని శ్రీనివాస్ గౌడ్, పంది కొండ కిరణ్ రజక, కాసర్ల నాగరాజు రజక, బాల రాజ్ గౌడ్, నరేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద వధువుకు పుస్తె మట్టెలు అందజేత




**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :** జిల్లా కేంద్రంలోని కల్వకుంట్ల వంశీధర్ రావు క్యాంపు కార్యాలయంలో బుధవారం కె.వి.ఆర్ ఫౌండేషన్ చేర్మెన్ కల్వకుంట్ల వంశీధర్ రావు ఆదేశాల మేరకు నిరుపేద కుటుంబనికి చెందిన సిద్దిపేట పట్టణం లోని గూడూరి విజయలక్ష్మి, రాజు కుమార్తె లాస్య వివాహానికి పుస్తె మెట్టెలు అందజేశారు కె.వి.ఆర్ ఫౌండేషన్ సభ్యులు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా పేదింటి ఆడబిడ్డలకు అండగా నిలుస్తున్న కల్వకుంట్ల వంశీధరావుకి ధన్యవాదాలు తెలిపారు విజయలక్ష్మి,రాజు కార్యక్రమంలో కె.వి.ఆర్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పరిశ్రమలను సందర్శించిన టిఎస్ఐఐసి ఎండీ

- పరిశ్రమలతో యువతకు ఉపాధి కల్పన టిఎస్ఐఐసి ఎండి
- పారిశ్రామిక వాడలు సమస్యలు పరిష్కరించాలని పరిశ్రమల సంఘం వినతి
- సానుకూలంగా స్పందించిన టి ఎస్ ఐ ఐ సి ఎండి విష్ణువర్ధన్ రెడ్డి
- ఎండి విష్ణువర్ధన్ రెడ్డికి స్వాగతం పలికిన పరిశ్రమల సంఘం ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం సంఘం సభ్యులు





**మనోహరాబాద్, ఏప్రిల్ 03 ( ప్రజా జ్యోతి)** పరిశ్రమల ఏర్పాటు తో స్థానిక యువత కు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు మెరుగుపడుతాయని రాష్ట్ర పరిశ్రమల మౌలిక వసతుల సంస్థ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు.బుధవారం మనోహరాబాద్ మండలం లోని సాయి కృష్ణ ప్లాస్టిక్ పరిశ్రమ ను ఐలా జోనల్ మేనేజర్ మాదవి తో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా సాయి కృష్ణ ప్లాస్టిక్ పరిశ్రమ ఎండీ శ్రీకాంత్,పరిశ్రమల యాజమాన్యం సంఘం ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం తో పాటు సభ్యులు ఎండి విష్ణువర్ధన్ రెడ్డి కి స్వాగతం పలికారు.అనంతరం పరిశ్రమ ఆవరణలో మొక్కలు నాటారు. పరిశ్రమ లో ఉత్పత్తి అయ్యే ప్లాస్టిక్ ఉత్పత్తులను పరిశీలించారు.కొండాపూర్ పారిశ్రామిక వాడలో కావాల్సిన మౌలిక వసతులు విద్యుత్ సబ్ స్టేషన్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ను ఏర్పాటు చేయాలని కోరారు. పరిశ్రమల ఏర్పాటు పన్ను మినహాయింపు ఇవ్వాలని కోరారు. పరిశ్రమల యాజమాన్యం సంఘం సభ్యుల అభ్యర్థనకు ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి,సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఐలా కమిషనర్ లు తుల్జా నాయక్,వీరస్వామి, పరిశ్రమల యాజమాన్య సంఘం ప్రధాన కార్యదర్శి జీ వి సుబ్రహ్మణ్యం, ఉపాధ్యక్షులు ఎం శ్రీకాంత్, కోశాధికారి అశోక్ కుమార్, సి హెచ్ సత్యనారాయణ, నవానిత్ కుమార్,సునీల్,పాపిరెడ్డి మరియు ఆయా పరిశ్రమల యాజమాన్యం సభ్యులు పాల్గొన్నారు.

### బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు

# మామిడి మోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి చేరిక




**తొగుట ఏప్రిల్ 03 (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దామోదర్ రాజ నరసింహ వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు ,జిల్లా ఇన్చార్జి మంత్రి కొండ సురేఖ డిసిసి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు నర్సా రెడ్డి ,దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో బుధవారం హైదరాబాద్ లో రేవంత్ రెడ్డి నివాసంలోబిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మామిడి మోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారిని కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు వారితోపాటు ఉమ్మడి మెదక్ జిల్లా పార్లమెంటు అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, డిసిసి మెదక్ ఆంజనేయులు గౌడ్, మైనంపల్లి హనుమంతరావు,చాగండ్ల నరేంద్రనాథ్ సిద్దిపేట జిల్లా నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ,నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి కాటా శ్రీనివాస్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెరుకు విజయ్ రెడ్డిలిఅమర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మ తల్లి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

- ఎంపీ అభ్యర్థి పి వెంకట్రామారెడ్డి

**తొగుట ఏప్రిల్03 (ప్రజాజ్యోతి)** ఎల్లమ్మ తల్లి సల్లంగా చూడాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, మెదక్ ఎంపీ అభ్యర్థి, మాజీ కలెక్టర్ , ఎమ్మెల్సీ పి వెంకట్రామారెడ్డి గా వేడుకున్నారు. మండలంలోని ఎల్లారెడ్డి పేటలో జరుగుతున్న ఎల్లమ్మ తల్లి ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మా మీ చల్లని చూపులు తెలంగాణ మీద ఉండాలని, ఎంపీగా ఘన విజయం అందించాలని ఎల్లమ్మ తల్లిని వేడుకున్నారు.ఈసందర్భంగా ఆలయ నిర్వాహకులు నరేందర్ గౌడ్, వెంకట్ గౌడ్, ఎల్లగౌడ్ వారిని ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి, ఎంపిటీసీ వేల్పుల స్వామి, కో అప్షన్ సభ్యులు ఎండీ కలీమోద్దీన్, నాయకులు సిరినేని గోవర్ధన్ రెడ్డి, చిలువేరి మల్లారెడ్డి, బక్క కనకయ్య, బీమాసేన, ఇప్ప దయాకర్ భాస్కర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీలో చేరిన ముగ్గురు బిఆర్ఎస్ కౌన్సిలర్లు



సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి : సిద్దిపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవానికి కృషి చేస్తామని సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ అన్నారు. హైదరాబాద్ లో బుధవారం పార్టీ నాయకులు మైనంపల్లి హనుమంతరావు సిద్దిపేట డిసిసి అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి సిద్దిపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అత్తు ఇమామ్ తో కలిసి సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ ఆధ్వర్యంలో సిద్దిపేటకు చెందిన ముగ్గురు బిఆర్ఎస్ కౌన్సిలర్లు సాకి బాలలక్ష్మిఆనంద్ శ్రీదేవిబుచ్చిరెడ్డి, రియాజ్ లు సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి సీఎం రేవంత్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ మాట్లాడుతూ బీ ఆర్ ఎస్ పాలన పట్ల కూడా ప్రజలంతా విసిగి చెంది ఉన్నారని అందుకే కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చారని అన్నారు. కాంగ్రెస్ పార్టీలోకి వచ్చేందుకు ఇతర కౌన్సిలర్లు కూడా తమతో టచ్ లో ఉన్నారని అన్నారు. తమ సంఖ్యాబలం పెరగగానే మున్సిపల్ పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెడతామని అన్నారు. మున్సిపల్ లో చాలా అవినీతి జరిగిందని అందుకు బాధ్యులైన వారిపై విచారణ చేయించి కటకటాల వెనక్కి లాగుతామని అన్నారు. . కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే బిఆర్ఎస్ నుంచి భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బొమ్మల యాదగిరి గయాజుద్దీన్ షాబుద్దీన్ ఖలీముద్దీన్ తదితరులు నాయకులు పాల్గొన్నారు

# మైనర్ డ్రైవింగ్ పై 45 కేసులు నమోదు



సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి : నెంబరు ప్లేట్లులేని వాహనాలపై, నెంబర్ ప్లేట్ సరిగా లేని వాహనాలపై, త్రిబుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, లపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు సిద్దిపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ బుధవారం హన్మకొండ రోడ్డు రంగదాంపల్లి చౌరస్తా సమీపంలో నెంబర్ ప్లేటు లేని వాహనాలపై నెంబర్ ప్లేట్ సరిగా లేని వాహనాలపై త్రిబుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్ స్పెషల్ డ్రైవ్ చేపట్టి సంబంధిత వాహనదారులకు, కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రంక్ అండ్ డ్రైవ్, కేసులు, విత్ఔట్ నెంబర్, నెంబర్ ప్లేట్ సరిగా లేని వాహనాలపై, మైనర్ డ్రైవింగ్ పై 45 కేసులు నెంబర్ ప్లేట్ లేని 6 వాహనాలను సీజ్ చేశారు.ఈ సందర్భంగా సిద్దిపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు రవాణా శాఖ ఉత్తర్వుల మేరకు నెంబర్ ప్లేట్ వాహనాలకు బిగించుకోవాలి,అని తరచుగా నెంబరు ప్లేట్ లేని వాహనాల చోదకులు వేగంగా నడుపుతూ తోటి వాహదారులను, పాదాచారులను, భయభ్రాంతులకు గురిచేస్తున్నందున నంబరు ప్లేట్లులేని వాహనాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించామని తెలిపారు, మోటార్ సైకిల్ వాహనదారుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, నెంబర్ ప్లేట్ లేని వాహనదారులు అజాగ్రత్తగా, అతివేగంగా వాహనాలు నడుపుతునందున్న ప్రమాదం జరిగే అవకాశం ఉందని, నెంబర్ ప్లేట్ నెంబర్ ప్లేట్ లేని వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. మోటార్ సైకిల్ పై ముగ్గురు ప్రయాణించ వద్దని, వాహనం నడిపే ప్రతి వ్యక్తి డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, ప్రతి ఒక్కరూ వాహనానికి సంబంధించిన డాక్యుమెంట్స్ వెంబడి ఉంచుకోవాలని త్రిబుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్ చేయవద్దని సూచించారు. చోదకులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని హెల్మెట్ బరువుగా కాకుండా బాధ్యతగా భావించాలని, హెల్మెట్ మా శాసనం కాదు మీ సంక్షేమం, హెల్మెట్ ఒక వస్తువు కాదు ప్రాణాన్ని కాపాడే ఆయుధం, రోడ్ చిన్నదైనా పెద్దదైన, పడితే ప్రమాదమే ఆదమరిస్తే విషాదమైన ఎక్కడైనా ఎప్పుడైనా చిన్నవారైన పెద్దవారైనా ప్రమాదం పొంచి ఉన్నదని ఎవరికెరుక అందుకే ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు ప్రజలందరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడపాలని సూచించారు. నెంబర్ సరిగ్గా లేని వాహనాల పై కొంతమంది నేరస్తులు బండ్లపైన వచ్చి దొంగతనాలు చేయడం, చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. తరచుగా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ వినయ్ సాగర్, ఏఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు

# బిజెపి గెలుపుకు సహకరించి, దేశ రక్షణకు అండగా నిలవాలి

– రిటైర్డ్ ఆర్మీ చంద్రం

రాయపోల్ ఏప్రిల్ 3 (ప్రజా జ్యోతి) పుట్టి పెరిగిన ప్రాంతానికి, ఆత్మీయుల అందరికీ దూరంగా ఉంటూ దేశ సరిహద్దుల్లో కాపలాగా ఉండే సైనికుల ప్రాణాలకి రక్షణగా నిలిచే బలమైన బిజెపి నాయకత్వాన్ని ఎన్నుకోవాలని రిటైర్డ్ ఆర్మీ చంద్రం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం మండలం లోని ఆర్మీ కుటుంబాలను కలిశారు. అనంతరం వారు మాట్లాడుతూ బలమైన నాయకత్వం ఉంటే శత్రువు తమ వైపు చూడడానికి కూడా భయపడతారని త ద్వారా సైనికుల ప్రాణాలు భద్రంగా ఉండడంతో పాటు దేశ%శీ% భద్రంగా ఉంటుందన్నారు. నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో ఏర్పడిన బిజెపి ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా దేశ రక్షణ విషయంలో ఎనలేని కృషి చేసింది అన్నారు. నరేంద్ర మోడీ గారి ఆశీస్సులతో మెదక్ పార్లమెంట్ స్థానానికి బిజెపి అభ్యర్థిగా వస్తున్న మాధవనేని రఘునందన్ రావుని భారీ మెజార్టీతో గెలిపించాలని సైనికుల కుటుంబాలను మరియు వారి బంధుమిత్రులు మరియు శ్రేయోభిలాషుల ద్వారా పెద్ద ఎత్తున ఓట్లు వేయించి ఎంపీగా మాధవినేని రఘునందన్ రావు గెలుపులో భాగం కావాలని కోరారు. సైనిక కుటుంబాలను కలిసిన వారిలో బిజెపి సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి, మధు, రామకృష్ణ, సాయి, తాళ్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీలో చేరిన మామిడి మోహన్ రెడ్డి.

– మెదక్ పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయం

– మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు గెలుపు ఖాయం







రాయపోల్. రాయపోల్ ఏప్రిల్ 3 (ప్రజా జ్యోతి ) బిఆర్ఎస్ పార్టీకి మరో షాక్ తగిలింది. రాష్ట్ర నాయకులు,ప్రజాహిత ఫౌండేషన్ వ్యవస్థాపకులు మామిడి మోహన్ రెడ్డి బుధవారం మెదక్ జిల్లా ఇన్చార్జి దేవదాయ శాఖ మంత్రి సురేఖ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి మోహన్ రెడ్డిని ఆహ్వానించారు . అనంతరం మామిడి మోహన్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని, దామోదర రాజనర్సింహను హైదరాబాదులో తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.అనంతరం మామి మోహన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన శ్రీమతి సోనియాగాంధీ కి కృతజ్ఞతగా, దేశ ప్రధానిగా రాహుల్ గాంధీని చూడాలన్న లక్ష్యంతో, రేవంత్ రెడ్డి ప్రభుత్వం 100 రోజులలో ఆరు గ్యారంటీలను అమలు చేయడంతో దానికి ఆకర్షితులమై కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు.మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు గెలుపు కోసం పార్టీ నాయకులతో కలిసి కట్టుగా పని చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు తుంకుంట నర్సారెడ్డి, దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి, మైనంపల్లి హనుమంతరావు, చాగండ్ల నరేంద్రనాథ్, సిద్దిపేట జిల్లా నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ, నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి, కాటా శ్రీనివాస్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెరుకు విజయ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 8,20000 విలువ గల గంజాయి మొక్కలు స్వాధీనం



ఝరాసంగం, ఏప్రిల్ 03( ప్రజా జ్యోతి న్యూస్ ) మండల పరిధిలోని సిద్దాపూర్ గ్రామ శివారులో మంగళ వారం సాయంత్రం 5 గంటల సమయంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ జహీరాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ టి. శ్రీనివాస్ రెడ్డి బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన దాడిలో 82 గంజాయి మొక్కలు, 325 గ్రాముల ఎండు గంజాయి 8 లక్షల,20 వేల విలువ గల గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకొన్నట్లు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. జొన్న పంటలో అంతర పంటగా అక్రమంగా గంజాయిని సాగుచేస్తున్న గ్రామానికి చెందిన నిందితుడు షేక్ యదుల్ల తండ్రి షేక్ హమీద్ మియా ను అదుపులోకి తీసుకున్నమని ఈ దాడిలో ఎక్సైజ్ ఎస్సైలు రమేష్, మురళి సిబ్బంది పాల్గొన్నారని శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

# పేదింటి ఆడపడుచుకు పుస్తె మెట్టెలు అందజేత

– ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్ సంతోష్ దంపతులు



శివంపేట ప్రజాజ్యోతి: మండల కేంద్రమైన చిన్న శంకరం పేట గ్రామానికి చెందిన దప్పు లక్ష్మి రాజయ్య దంపతుల కూతురు అనురాధ వివాహానికి ప్రముఖ సంఘ సేవకులు జాతీయ సేవారత్న అవార్డు గ్రహీత శివంపేటమండలం బిఆర్ఎస్ పార్టీ కోశాధికారి బండారి గంగాధర్ సంతోష్ ని దంపతులు తన స్వంత డబ్బులతో పుస్తె మెట్టెలను కొంతంపల్లి సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ చేతులమీదుగా బుధవారం రోజు అందజేయడం జరిగినది.ఈసందర్భంగా బండారు గంగాధర్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో ఎంతో మంది పేదింటి ఆడపిల్లల పెండ్లిలకు అడిగిన వెంటనే కాదనకుండా తన స్వంత డబ్బులతో పుస్తెమెట్టెలను అందజేస్తున్నామని అన్నారు నిరుపేద కుటుంబాల పెళ్లిళ్లకు తోబుట్టు అన్నయ్యగా అందిస్తున్న బండారు గంగాధర్ సంతోష్ దంపతులకు చిన్న శంకరం పేట గ్రామస్తుల ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్.ఉప సర్పంచ్ శివ బిజిఆర్ యువసేన అధ్యక్షుడు కుమ్మరి నాగరాజు. విద్యా కమిటీ చైర్మన్ పిల్లి మధు.బండారు ప్రవీణ్. సంతోష్. బండారి కాంతి పాల్గొన్నారు.

# బిఎస్పి సంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా శశికాంత్ గిర్కల




**జహీరాబాద్, ఏప్రిల్ 03( ప్రజా జ్యోతి న్యూస్ )** బహుజన్ సమాజ్ పార్టీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా బంగ్లా మీర్జాపూర్ గ్రామానికి చెందిన నవ యువ నాయకులు శశికాంత్ గిర్కల ని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ మంద ప్రభాకర్ నియమించారు. ఈ సందర్భంగా శశికాంత్ గిర్కల మాట్లాడుతూ, త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో జహీరాబాద్ మరియు మెదక్ పార్లమెంట్ అభ్యర్తుల గెలుపునకు సమన్వయ కమిటీలను ఏర్పాటు చేసి కలిసి కట్టుగా కృషి చేస్తామని తెలిపారు. నియోజకవర్గ, పట్టణ, మండల, గ్రామ స్థాయిలో పూర్తిగా కమిటీలు ఏర్పాటు చేసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని స్పష్టం చేసారు. తన పైన నమ్మకంతో జిల్లా అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన సెంట్రల్ కోఆర్డినేటర్ మంతపురం బాలన్నా, రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ గొల్ల కు కృతజ్ఞతలు తెలిపారు. బిఎస్పి జిల్లా అధ్యక్షులగా నియమితు లైన శశికాంత్ గిర్కలను జిల్లాలోని ముఖ్య నాయకులు అందరు అభినందించారు.

## మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డిని మర్యాదపూర్వం కలిసిన పిసిసి సీనియర్ నాయకులు ఉప్పల సంతోష్ గుప్తా



**శివంపేట ప్రజాజ్యోతి:** మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి ని వారి యొక్క సగృహంలో కలిసిన పీసీసీ సీనియర్ నాయకులు ఉప్పల సంతోష్ కుమార్ గుప్తా,శివంపేట మండల కేంద్రం చెందిన ఉప్పల సంతోష్ కుమార్ గుప్తా బుధవారం నాడు వీరేష్ గుప్తా,జగదీష్,రాజశేఖ తో కలిసి. మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థిని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్కాజిగిరి సీటు సీఎం రేవంత్ రెడ్డి, నియోజకవర్గం పార్లమెంటు సీటు కాబట్టి కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు అందరు కష్టపడి కాంగ్రెస్ జెండ ఎగురవేయాలని సునీత మహేందర్ రెడ్డి ని కోరడం జరిగింది వారు అన్నారు,ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎండ తీవ్రతకు 5 క్వింటల్ల చేపలు మృతి

– ఎండ దెబ్బకు చేపల గుత్తేదారుడు మొర్రో



**సిర్గాపూర్ ఏప్రిల్ 03(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని కడ్పల్ గ్రామానికి చెందిన చెరువు చేపల గుత్తేదారుడు గంగర బోయిన లాలయ్యా అనే వ్యక్తి (రైతు)కడ్పల్ లోని ఏళ్లగారు చెరువును చేపల పెంపకం కోసం గుత్తా తీసుకొని చేపల పెంపకం నిర్వహించాడు. ఎండల తీవ్రత(ఉష్ణోగ్రత) ఎక్కువ కావడంతో నీటి ఆవిరి ఎక్కువై 5 కింటల్ల చేపలు చనిపోయాయి. ఒక్కొక్క చేప 2నుండి 4కిలోల చేపల నష్టం జరిగిందని,దీనికి నష్టపోయిన లాలయ్యా గుత్తే దారునికి ప్రభుత్వం ఆదుకోవాలని దీనిపైననే తన కుటుంబం ఆధారపడుందని వాపోయాడు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా



**శివంపేట ప్రజాజ్యోతి:** హిందూ ముస్లిం భాయ్ భాయ్ అనుకునేలా మతసామరస్యాన్ని చాటే పండుగ రంజాన్,పవిత్ర రంజాన్ ఉపవాస దినాలు సందర్భంగా శివంపేట మండలం నవాబు పేట్ గ్రామంలో,నవాబు పేట్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ కుమార్ గుప్తా,ఈ కార్యక్రమంలో వారాల గణేష్,బాసంపల్లి ప్రభు లింగం,లస్కర్ ఆంజనేయులు,ఒరే మల్లేష్,సానే ఆనంద్,మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కందికొండ అశోక్,గ్రామ అధ్యక్షులు మన్నె నర్సింలు,మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ ఖాన్,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై మోల్ సాబ్ ఇమ్రాన్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేసి ఇస్తర్ విందు ఆరగించడం జరిగింది.

# ముస్లిం సోదరులకు గూడూరు గ్రామంలో ఇఫ్తార్ విందు

– ఏర్పాటుచేసిన గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఊషగోని శంకర్ గౌడ్



**శివంపేట ప్రజాజ్యోతి:** శివంపేట మండలం గూడూరు గ్రామంలో ముస్లిం సోదరుల రంజాన్ ఉపవాస దీక్షల సందర్భంగా గూడూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉష గొని శంకర్ గౌడ్ తన స్వగృహంలో గ్రామ ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా,వారాల గణేష్,కాముని నాగేష్,బాసంపల్లి ప్రభు లింగం, సోను, లస్కర్ ఆంజనేయులు, గూడూరు గ్రామ కాంగ్రెస్ మైనార్టీ నాయకులు చాంద్ పాషా,మాజీ ఉపసర్పంచ్ చరణ్,ఊషగోని కృష్ణ గౌడ్,నర్సింలు, హమీద్,అన్వర్, అజ్మీర్,బ్యాగరి సురేష్, బొమ్మనమైన నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# కొండా విశ్వేశ్వర్ రెడ్డికి ఎన్నారైలు మద్దతు



**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 03(ప్రజాజ్యోతి):** భారతీయ జనతా పార్టీ చేవెళ్ళ లోక్‌సభ అభ్యర్థి కొండా విశ్వేశ్వర రెడ్డి (కేవీఆర్)కి మద్దతుగా అమెరికాలోని వివిధ నగరాలలో కార్ల ర్యాలీ నిర్వహించారు. తెలంగాణలోని వివిధ ప్రాంతాలు, చేవెళ్ళకు చెందిన ఎన్నారైలు వివిధ కార్యక్రమాలు చేస్తున్నారు. అందులో భాగంగా న్యూజెర్సీలోని ఎడిసన్ వంటి నగరాల్లో కేవీఆర్ కు మద్దతుగా తమ కుటుంబాలతో కలిసి భారీ కార్ ర్యాలీ చేశారు. టెక్సాస్‌లోని ఇర్వింగ్, ఆస్టిన్, కాలిఫోర్నియాలోని బే ఏరియాలో కూడా జరిగాయి. కొండా విశ్వేశ్వర్ రెడ్డి విజయం సాధించేందుకు ఎన్నారైలు తమ కుటుంబ సభ్యులకు, స్నేహితులకు, ఇరుగుపొరుగు వారికి ఓటింగ్ నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఓటు ప్రాధాన్యతను అందరికి తెలియజేస్తున్నారు. ఈ ర్యాలీలో పలువురు తమ అభిప్రాయాలు వెలిబుచ్చారు. భారతీయ జనతా పార్టీ సాధించబోయే నాలుగు వందల మంది ఎంపీల్లో మా ఎంపీ ఉండేలా కృషి చేస్తున్నామని న్యూజెర్సీకి చెందిన విలాస్ జంబులా చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మళ్లీ అధికారం చేపట్టడం ఖాయమన్నారు. డల్లాస్ కు చెందిన ధర్మ్ మాట్లాడుతూ కేవీఆర్ స్థానిక అభ్యర్థి అన్నారు. స్థానిక సమస్యలపై అవగాహన ఉంటుందన్నారు. డల్లాస్‌కు చెందిన రాకేష్ కంచాల మాట్లాడుతూ గతంలో ప్రతిపక్ష పార్టీలో ఉన్నప్పటికీ కేవీఆర్ అద్భుతాలు చేశారని చెప్పారు. ఇప్పుడు నరేంద్ర మోడీ అండతో మరింతగా అభివృద్ధిపై దృష్టి పెట్టగలరన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించడానికి అందుబాటులో ఉంటారన్నారు. ఆయన దాతృత్వం ఎనలేనిదన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా: ఎమ్మెల్యే గాంధీ



**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 03(ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ఆల్విన్ కాలనీ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల తో వివేకానంద నగర్ లోని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ నివాసంలో జరిగిన ఆత్మీయ సమావేశంలో కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు,మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి పాల్గొని ప్రసంగించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ఈ ఆత్మీయ సమావేశం కు వచ్చిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను అని,ఆల్విన్ కాలనీ డివిజన్ ప్రజలను, బీఆర్ఎస్ పార్టీ నాయకులను,కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాను,ఆల్విన్ కాలనీ డివిజన్ అభివృద్ధి కి కట్టుబడి ఉన్నామని,కార్పొరేటర్ పోయినంత మాత్రాన ఒరిగేది ఏమి లేదు అని, ఆయన స్వార్థం కోసం,కుటుంబం స్వార్థం కోసం ,స్వలాభం కోసమే పార్టీ మారినడు తప్ప మరొకటి లేదు అని పెద్దగా పట్టించుకోవాల్సి న అవసరం లేదు అని ఆల్విన్ కాలనీ డివిజన్ బాధ్యత నాది అని,కూత వేటు దూరంలో నా ఇల్లు ఉంది అని ,ఎల్లవేళలో మీకు అందుబాటులో ఉండి,మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని, ఏ చిన్న సమస్య వచ్చిన నా దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. ఆల్విన్ కాలనీ డివిజన్ లో 90 శాతం పనులు పూర్తి అయినవి అని చెప్పిన కార్పొరేటర్ మరి ఏ ఉద్దేశ్యం తో పార్టీ మారాడో ఆల్విన్ కాలనీ డివిజన్ ప్రజలందరికీ తెలుసు అని,ఎవరు అధైర్య పడలసిన అవసరం లేదు అని,కబ్జాలకు కట్టడి చేస్తా అని, సర్వే నెంబర్ 336 ప్రభుత్వ భూమి లో జరుగుతున్న కబ్జాల పై కలెక్టర్ కు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళాము అని, కబ్జా చెరలో ఉన్న ప్రభుత్వ భూమికి విముక్తి కలిపించి, పరిరక్షిస్తాం అని అదేవిధంగా ఆల్విన్ కాలనీ బస్ స్టాండ్ స్థలం కబ్జాకు గురి కాకుండా చూస్తానని,కాలనీ వాసులు,ప్రజల మనోభావాలకనుగుణంగా ,ప్రజల అభిష్టం మెరకు అన్ని వసతులతో, అన్ని హంగులతో కూడిన మంచి కమ్యూనిటీ కట్టిస్తాను అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ధరణి నగర్ ముంపు సమస్య ను శాశ్వతంగా పరిష్కరించనాని,ఒకప్పుడు వాన వస్తే ధరణి నగర్ మునిగి పోయేది అని, ప్రధాన పత్రికలలో ప్రధాన అంశం ధరణి నగర్ వరద గూర్చే వార్తలు వచ్చేవి అని,ఇపుడు అటువంటి పరిస్థితి లేకుండా చేసాం అని,అర్ధరాత్రి ,అపరాత్రి అని లేకుండా వరదలలో తిరిగి ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకొని,నాల కి రిటైనింగ్ వాల్ నిర్మించాం అని,కాలనీ వరద ముంపుకు గురి కాకుండా శాశ్వత పరిష్కారం చేసి చూపించాం అని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరలోనే పూర్తి చేస్తామని,ఆల్విన్ కాలనీ డివిజన్ ను ఆదర్శవంతమైన డివిజన్ గా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు ,మహిళలు, కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు, కాలనీ వాసులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చేవెళ్లలో బిఆర్ఎస్‌కు షాక్

– కాంగ్రెస్ పార్టీలోకి కొనసాగుతున్న వలసల పర్వం

– రేగడి ఘనపూర్ మాజీ సర్పంచ్లు కాంగ్రెస్ పార్టీలో చేరిక

– గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తా – కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి






**చేవెళ్ల ఏప్రిల్ 03(ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని చేవెళ్ల ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి అన్నారు. బుధవారం చేవెళ్ల మండలం రేగడి ఘనపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన నేతలు రాజీనామా చేశారు. చేవెళ్ల అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పామేన భీమ్ భరత్ నేతృత్వం లో రేగడి ఘనపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ లు తిప్పని రాంరెడ్డి, రాయికంటి నర్సింహులు,మాజీ సర్పంచ్ షాబాద్ నర్సింహులు,మాజీ ఉప సర్పంచ్ లు బాల్ రెడ్డి, యాదయ్య,స్కూల్ చైర్మన్ కిష్టయ్య, పాండు తన అనుచరులతో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈదుల పల్లి రాములు ఆధ్వర్యంలో చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి రంజిత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి మాట్లాడుతూ.. రేగడి ఘనాపూర్ గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్ని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో ప్రజాపాలన కొనసాగుతుందని తెలిపారు. ఘనాపూర్ కోల్డ్ స్టోరేజ్ నిర్మాణంతో రైతుల సంక్షేమం కోసం నిరంతరం పాటు పడతనన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా మనం కూడా మార్పు చెందాలన్నారు. పిల్లలు చదువుకోని భవిష్యత్తు పునాదులు బలంగా ఉండాలన్నారు. టిఆర్ఎస్ పార్టీకి మాజీ సర్పంచ్లు నాయకులు రాజీనామా చేయడంతో రేగడి ఘనపూర్ గ్రామంలో టిఆర్ఎస్ పార్టీలో ఒకరిద్దరు తప్ప టిఆర్ఎస్ పార్టీ ఖాళీ అయిందని అన్నారు. వాళ్లు కూడా ఎంపీ ఎలక్షన్ ముందు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకుంటారాన్నరు. ఈ కార్యక్రమం లో పొల్యూషన్ బోర్డ్ సభ్యులు చింపుల సత్యనారాయణ పార్టీ నాయకులు జానమోళ్ల సత్యనారాయణ రెడ్డి, మల్లారెడ్డి, షాబాద్ నర్సింహులు, యాదిరెడ్డి, మల్లారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాంబాబు, బ్యాగరి యాదయ్య, వెంకటేష్, శ్యామ్, కృష్ణ, హరీశ్వర్ రెడ్డి, ఆగి రెడ్డి, దేవర వెంకటరెడ్డి, గోనే ప్రతాప్ రెడ్డి, చేవెళ్ల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# వేసవిలో సోనీ బీబీసీ ఎర్త్ వినోదాత్మక కార్యక్రమాలు



**హైదరాబాద్, ఏప్రిల్ 03 (ప్రజా జ్యోతి) :** సోనీ బీబీసీ ఎర్త్ యొక్క ప్రత్యేకమైన లైనప్‌తో ఈనెల వేసవిలో పలు వినోదాత్మక కార్యక్రమాలను రూపొందించినట్లు ఆ సంస్థ ప్రతినిధులు బుధవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ విభిన్న కంటెంట్ లైనప్ అన్ని వయసుల వీక్షకులను ఆకర్షించడానికి సిద్ధంగా ఉందన్నారు. దక్షిణాఫ్రికాలో చురుకైన జిమ్నాస్టిక్ బుష్‌బేబీలు, అంతుచిక్కని తైవానీస్ ఫార్మోసాన్ పాంగోలిన్ వంటి అంతరించిపోతున్న జాతులను ఈ సిరీస్‌లో వీక్షకులకు అందిస్తున్నామన్నారు. 'ఇన్‌సైడ్ ది ఆటిస్టిక్ మైండ్', 'బిగ్ లిటిల్ జర్నీస్', 'జాక్ ది రిప్పర్ : ఎ కేస్ రీఓపెన్డ్' ప్రదర్శింప బడతాయని అన్నారు. సాహస స్ఫూర్తిని రేకెత్తించడానికి సిద్ధంగా ఉన్న ఒక మిశ్రమ కంటెంట్‌ను అందిస్తుందన్నారు. ఆటిజం స్పెక్ట్రమ్‌పై వ్యక్తుల నుండి దృక్కోణాలను హైలైట్ చేస్తూ, ఛానెల్ 'ఇన్‌సైడ్ ది ఆటిస్టిక్ మైండ్'ని అందిస్తుందన్నారు.

# మాజీ జడ్పీటిసి మచ్చ సుధాకర్ రావు బిజెపిలో చేరిక

– కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించిన బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ



**కొత్తూరు ఏప్రిల్ 03 (ప్రజా జ్యోతి)** షాద్ నగర్ నియోజకవర్గం కొందుర్గు ఉమ్మడి మండల మాజీ జెడ్పిటిసి మచ్చ సుధాకర్ రావు భారతీయ జనతా పార్టీలో చేరారు. బుధవారం మహబూబ్ నగర్ పార్లమెంటు బిజెపి అభ్యర్థిని డీకే అరుణ సమక్షంలో పార్టీలో చేరడంతో కండువా కప్పి సుధాకర్ రావును పార్టీలోకి ఆహ్వానించారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, అందే బాబయ్య, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి తదితరుల సమక్షంలో సుధాకర్ రావు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సుధాకర్ రావు కు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.


# తెలంగాణ భగత్ సింగ్ దొడ్డి కొమరయ్య

– చేవెళ్లలో దొడ్డి కొమరయ్య జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన వివిధ పార్టీల నాయకులు



**చేవెళ్ల ఏప్రిల్ 03(ప్రజా జ్యోతి):** తెలంగాణ సాయుధ పోరాట యోధుడు తెలంగాణ భగత్ సింగ్ దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలను చేవెళ్ల మండల కేంద్రంలో వివిధ పార్టీల నాయకులు ఘనంగా నిర్వహించారు. బుధవారం దొడ్డి కొమరయ్య 97 వ జయంతి సందర్భంగా కాంగ్రెస్ బిజెపి టిఆర్ఎస్ పార్టీల నాయకులు కొమురయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య. భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం భూస్వాములు జాగిర్దాలు దేశ్ ముఖ్ లతో విరోచితంగా పోరాడి తన ప్రాణాలను అర్పించిన తెలంగాణ సాయుధ రైతంగా తొలి అమరుడు దొడ్డి కొమురయ్య. ప్రజల గుండెల్లో నిలిచిన యోధుడు. ఆయన పోరాటం నేటి యువతకు స్ఫూర్తిదాయకమన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన ఆశా సాధన కోసం కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల వివిధ రాజకీయ పార్టీల నాయకులు కురుమ సంఘం నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మైక్రోసాఫ్ట్ మాజీ ఎగ్జిక్యూటివ్ కెరుషన్ గోవేందర్ రచించిన ఏజ్ ఆఫ్ ఏజెన్సీ పుస్తకాన్ని ఆవిష్కరణ




**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 03(ప్రజాజ్యోతి):** హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలోని టెలికాం నగర్‌లోని డెక్కన్ సెరాయ్ గ్రాండే హొటల్‌లో బుధవారం జరిగిన కార్యక్రమంలో భారత సంతతికి చెందిన దక్షిణాఫ్రికా మాజీ మైక్రోసాఫ్ట్ ఎగ్జిక్యూటివ్ కెరుషన్ గోవేందర్ రచించిన "ఏజ్ ఆఫ్ ఏజెన్సీ" పుస్తకాన్ని ఆవిష్కరించారు. టెక్ట్రియాడ్ ఇంక్‌లో ప్రెసిడెంట్ %డ% సీఈవో అయిన భరణి కుమార్ అరోల్ , సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ మాజీ సెక్రటరీ జనరల్ మరియు హైదరాబాద్ సాఫ్ట్‌వేర్ ఎంటర్‌ప్రైజెస్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడుబీ ప్రొఫెసర్ అతుల్ నేగి, స్కూల్ ఆఫ్ కంప్యూటర్ %డ% ఇన్ఫర్మేషన్ సైన్సెస్, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ మరియు ఆర్ పి. ఠాకూర్ ఐపీఎస్, ఆంధ్రప్రదేశ్ మాజీ డిజిపి ఈ పుస్తకాన్ని ఆవిష్కరించారు. లోతైన నకిలీలు, ఏఐ రూపొందించిన నకిలీ వీడియోల ప్రభావం ఈ రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఎలా ఉంటుంది అనే మీడియా ప్రశ్నకు సమాధానమిస్తూ, 100 కోట్ల జనాభా ఓటు వేయబోతున్న ప్రజాస్వామ్య పండుగ లో కృత్రిమ మేధ ప్రభావం ఉండే అవకాశం ఉందని అన్నారు. కెరుషన్ గోవేందర్‌కు భిన్నమైన అభిప్రాయం ఉంది. ల్యాప్‌టాప్ ఉన్న ఎవరైనా నమ్మదగిన డీప్‌ఫేక్‌లను తయారు చేయవచ్చు. కాబట్టి, యు ఎస్ ఏ,దక్షిణాఫ్రికా మరియు భారతదేశంలో ఎన్నికలు ఉన్నందున ప్రమాదం ఉంది. కానీ ముప్పు మాత్రం ఊహించనంత పెద్దగా ఉండకపోవచ్చు. దానిని నియంత్రించడం ద్వారా మాత్రమే పరిష్కరించడానికి మార్గం ఉంది. కానీ, దురదృష్టవశాత్తు, చట్టాల ద్వారా నియంత్రించడానికి చాలా ప్రభుత్వాలు ముందుకు సాగలేదు. చట్టం రావడానికి చాలా సమయం పడుతుందని మీకు తెలుసు,అప్పుడు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో చాలా విషయాలు వేగంగా మారుతున్న తరుణం లో , మారుతున్న వేగం ఒక సవాలు. రెండు ఏమి నియంత్రించాలి మరియు మూడు ఎవరు నియంత్రిస్తారు,వారు ఎలా చేస్తారు. ఏ ఐ ని నియంత్రించాలంటే అది చట్టం ద్వారా చేయాలి,ఆ చట్టాన్ని ప్రవేశపెట్టిన సాధారణ పద్ధతుల్లో కాకుండా చట్టాన్ని తీసుకురావాలి అని ఏ ఐ నిపుణుడు మరియు ఏజ్ ఆఫ్ ఏజెన్సీ పుస్తక రచయిత కెరుషన్ గోవేందర్ అన్నారు.

# ముస్లింలకు అత్యంత పవిత్రమైనది రంజాన్ మాసం

– కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్

**కూకట్‌పల్లి, ఏప్రిల్ 03 (ప్రజా జ్యోతి) :** ముస్లిం సోదరులు అత్యంత కఠిన నియమ నిబంధనలతో రంజాన్ జరుపుకోవడం అభినందనీయమని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. వాజిద్ భాష ఆధ్వర్యంలో అల్లాపూర్ ఎసి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డితో కలిసి బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పవిత్ర మాసమైన రంజాన్ సందర్భంగా ఉపవాసం ఉన్న ముస్లిం సోదరులకు పండ్లు అందజేసి ఉపవాస దీక్షను విరమింప చేశారు. అనంతరం రమేష్ మాట్లాడుతూ ముస్లిం సోదరులకు పండగ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ అంటేనే త్యాగానికి ప్రతీకని నెల రోజుల పాటు కఠిన ఉపవాస దీక్షతో ప్రత్యేక సామూహిక ప్రార్థనలు చేయడం రంజాన్ మాసం గొప్పదనమన్నారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, శేరి సతీష్ రెడ్డి, రేష్మ, మరియు స్థానిక ముస్లిం సోదరులు పాల్గొన్నారు.



## జనసేన పార్టీ కార్యాలయంలో
# ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతి వేడుకలు



**కూకట్ పల్లి, ఏప్రిల్ 03 (ప్రజా జ్యోతి) :** ఛత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతి ని పురస్కరించుకుని కూకట్ పల్లి హౌసింగ్ బోర్డు కాలనీ 5 వ ఫేస్ జనసేన పార్టీ కార్యాలయంలో కూకట్ పల్లి నియోజక వర్గ జనసేన కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మా రెడ్డి ప్రేమ్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై ఛత్రపతి శివాజీ మహారాజ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతి ప్రతి సంవత్సరం ఏప్రిల్ 3 న, రాతా యోధుడు రాజు యుద్ధ భూమిలో శైర్య సాహసాలకు గుర్తుగా జరుపుకుంటారన్నారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ నైపుణ్యం కలిగిన నాయకుడు మరియు వీర యోధుడని, అతను గెరిల్లా యుద్ధంలో నిపుణుడు మరియు రహస్య సైనిక కార్యకలాపాలను ప్లాన్ చేశాడని, అతని రహస్య యుద్ధం కారణంగా అతన్ని తరచుగా పర్వత ఎలుకని పిలుస్తారన్నారు. శివాజీ మహారాజ్‌కి రామాయణం మరియు మహాభారతం గురించి చాలా తెలుసునని, ఆసక్తిగల పాఠకుడు, అతను ఎటువంటి అధికారిక పాఠశాల విద్యకు హాజరు కాలేదని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొల్లా శంకర్, కలిగినేడి ప్రసాద్, షణ్ముఖ, పసుపులేటి ప్రసాద్, అన్నపరెడ్డి వెంకటస్వామి, పులగం సుబ్బు , రామరాజు , దామోదర్ , మధుసూదన్ రెడ్డి , ఎర్ర రఘు , నాగబాబు , దుర్గా ప్రసాద్ , సురేష్ , సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కూకట్‌పల్లి నియోజకవర్గాన్ని వేలకోట్ల రూపాయలతో అభివృద్ధి చేశాం

- బాలానగర్ ప్రయోల్ బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేసిన ఘనత బిఆర్ఎస్ దే
- మల్కాజ్గిరి టిఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుందాం
- ఎమ్మెల్యే మధవరం కృష్ణారావు



**కూకట్‌పల్లి, ఏప్రిల్ 03 (ప్రజా జ్యోతి) :** బిఆర్ఎస్ పార్టీ హయంలో కూకట్ పల్లి నియోజకవర్గాన్ని వేలకోట్ల రూపాయలతో అభివృద్ధి పరచమని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. బిఆర్ఎస్ పార్టీ మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలిపే లక్ష్యంగా బాలానగర్ డివిజన్ లో స్థానిక కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి తో కలిసి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా రాగిడి లక్ష్మారెడ్డి ని పరిచయం చేస్తూ కూకట్ పల్లి నియోజకవర్గం నుంచి అత్యధిక మెజారిటీతో బిఆర్ఎస్ ఎంపీని గెలిపించు కుందామని నియోజకవర్గం లో వేలది కోట్లతో బిఆర్ఎస్ పార్టీ హయంలో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ కూకట్ పల్లి నియోజకవర్గాన్ని గతంలో ఎంతో అభివృద్ధి చేశారని, దశాబ్దాల కల బాలానగర్ ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణాన్ని అనతి కాలంలోనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చిన ఘనత ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వాకే దక్కిందని గుర్తు చేశారు. అంతేకా కుండా మురుగునీటి వ్యవస్థను శుద్ధి చేయడానికి ఎస్ టి పి ప్లాంట్ల నిర్మాణం చేపట్టామని చేసిన అభివృద్ధికి ఓట్లు వేసి బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజారిటీ ఇవ్వాలని కృష్ణారావు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టిఫిన్ బైటక్‌ను విజయవంతం చేయండి

- మండల బిజెపి అధ్యక్షులు తాండ్ర రవీందర్



**యాచారం, ఏప్రిల్ 03 (ప్రజాజ్యోతి):** ఏప్రిల్ 6న బిజెపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిర్వహించనున్న టిఫిన్ బైటక్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల బిజెపి అధ్యక్షులు తాండ్ర రవీందర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో రవీందర్ ఆధ్వర్యంలో ఆ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. రవీందర్ మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో అధిక సంఖ్యలో ఎంపీ స్థానాలు గెలిచేందుకై రాష్ట్ర పార్టీ వివిధ కార్యక్రమాలకు పిలుపునిచ్చిందన్నారు. ఇందులో భాగంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఓ ప్రైవేట్ స్థలంలో జెండాను ఎగరవేసి ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల నుండి తీసుకొచ్చిన టిఫిన్ బాక్స్ లతో కలిసి భోజనం చేయాలన్నారు. ప్రతి బూత్ నుంచి 370 ఓట్ల పైచిలుకే లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అన్నారు. కచ్చితంగా ఈ పర్యాయం భువనగిరి గడ్డపై ఎగిరేది బిజెపి జెండానే అని ధీమాను వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు మేకల యాదగిరిరెడ్డి, నాయకులు గొల్లపల్లి జంగయ్య గౌడ్, గోగికర్ రమేష్, పుప్పాల శాంతి కుమార్, పగడాల శ్రీశైలం, నందివనపర్తి మాజి సర్పంచ్ రాయికంటి విజయ్ కుమార్, గొల్ల పల్లి శ్రీధర్ గౌడ్, నడుకుడి కృష్ణ, గుర్రం శైలజ రెడ్డి, బొడ్డు భాషయ్య, పాండు చారి తదితరులు పాల్గొన్నారు.

# రంజిత్ రెడ్డి గెలుపు తథ్యం

- చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగర వేస్తాం
- డిసిసి ఉపాధ్యక్షుడు పడాల రాములు



**చేవెళ్ల ఏప్రిల్ 03(ప్రజా జ్యోతి):** సేవా గుణం కలిగిన వ్యక్తి ఎవరికి ఏ పదవి వచ్చినా నేను ఉన్నానని ధైర్యం ఇచ్చే నాయకులు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి. చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో రంజిత్ రెడ్డి గెలుపు తథ్యమని డిసిసి ఉపాధ్యక్షులు పడాల రాములు అన్నారు. బుధవారం ఆయన ప్రజా జ్యోతి ప్రతినిధితో మాట్లాడుతూ... చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో రంజిత్ రెడ్డి గెలుపు నల్లేరు పై నడకేనని అన్నారు. చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికలు భారీ మెజార్టీతో రంజిత్ రెడ్డిని గెలిపించుకుంటామన్నారు. చేవెళ్ల గడ్డ కాంగ్రెస్ కు అడ్డా అని ప్రజలకు సేవ చేసే రంజిత్ రెడ్డి గెలుపు ఖాయమన్నారు. చెవిలో పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి బీఆర్ఎస్ మాటలు ప్రజలు నమ్మేస్థితిలో లేరన్నారు. పదేళ్ల పాలనలో చెవిలో ప్రాంతానికి బిజెపి పార్టీ ఏం చేసిందో చెప్పాలన్నారు. బిజెపి పార్టీ అంటేనే మతోన్మాద పార్టీ అని ప్రజల మధ్య మత కల్లోలం సృష్టిస్తూ మత రాజకీయాలు చేస్తుందన్నారు. చేవెళ్ల నియోజకవర్గం నుంచి రంజిత్ రెడ్డికి 20 నుంచి 30 వేల మధ్య మెజార్టీ తీసుకువస్తామన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు ఎలాగైతే అభ్యర్థి గెలుపు కోసం కష్ట పడ్డామో మరోసారి రంజిత్ రెడ్డి గెలుపు కోసం అందరం సమిష్టి కృషితో పనిచేసి ఆయనను గెలిపించుకుందాం అన్నారు.

# బీఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలు

- ప్రతిఒక్కరు బీఆర్ఎస్ పార్టీ పటిష్టతకు సైనికుడిగా పనిచేయాలి
- తెలంగాణ రాష్ట్రాన్ని సాధించింది బీఆర్ఎస్

గలిచినప్పుడు పొంగి పోలేదు ..ఓటమి తో కుంగి పోలేదు

- బీఆర్ఎస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం
- ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ



**కూకట్‌పల్లి, ఏప్రిల్ 03 (ప్రజా జ్యోతి) :** బీఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలు అని శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల తో వివేకానంద నగర్ లోని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ నివాసంలో జరిగిన ఆత్మీయ సమావేశంలో కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ఈ ఆత్మీయ సమావేశం కు వచ్చిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను అని, ఆల్విన్ కాలనీ డివిజన్ ప్రజలను, బీఆర్ఎస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని, ఆల్విన్ కాలనీ డివిజన్ అభివృద్ధి కి కట్టుబడి ఉన్నామని, కార్పొరేటర్ పోయినంత మాత్రాన ఒరిగేది ఏమి లేదు అనిఅన్నారు. ఆయన స్వార్థం కోసం, కుటుంబం స్వార్థం కోసం ,స్వలాభం కోసమే పార్టీ మారాడు తప్ప మరొకటి లేదు అని పెద్దగా పట్టించుకోవాల్సి న అవసరం లేదు అనిఅన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ బాధ్యత నాది అని, కూత వేటు దూరంలో నా ఇల్లు ఉంది అని ,ఎల్లవేళలో మీకు అందుబాటులో ఉండి, మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని, ఏ చిన్న సమస్య వచ్చిన నా దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని ఎమ్మెల్యే గాంధీ గారు తెలియచేసారు. ఆల్విన్ కాలనీ డివిజన్ లో 90 శాతం పనులు పూర్తి అయినవి అని చెప్పిన కార్పొరేటర్ మరి ఏ ఉద్దేశ్యం తో పార్టీ మారాడో ఆల్విన్ కాలనీ డివిజన్ ప్రజలందరికీ తెలుసు అని, ఎవరు అధైర్య పడలసిన అవసరం లేదు అని, కబ్జాలకు కట్టడి చేస్తా అని, సర్వే నెంబర్ 336 ప్రభుత్వ భూమి లో జరుగుతున్న కబ్జాల పై కలెక్టర్ కు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తాము అని, కబ్జా చెరలో ఉన్న ప్రభుత్వ భూమికి విముక్తి కలిపించి, పరిరక్షిస్తాం అని అదేవిధంగా ఆల్విన్ కాలనీ బస్ స్టాండ్ స్థలం కబ్జాకు గురి కాకుండా చూస్తానని తెలిపారు. కాలనీ వాసులు మరియు ప్రజల మనోభావాలకనుగుణంగా ,ప్రజల అభిష్టం మెరకు అన్ని వసతులతో, అన్ని హంగులతో కూడిన మంచి కమ్యూనిటీ కట్టిస్తాను అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ధరణి నగర్ ముంపు సమస్య ను శాశ్వతంగా పరిష్కరించనాని, ఒకప్పుడు వాన వస్తే ధరణి నగర్ మునిగి పోయేది అని, ప్రధాన పత్రికలలో ప్రధాన అంశం ధరణి నగర్ వరద గూర్చే వార్తలు వచ్చేవి అని ,ఇపుడు అటువంటి పరిస్థితి లేకుండా చేసాం అని అన్నారు. అర్ధరాత్రి ,అపరాత్రి అని లేకుండా వరదలలో తిరిగి ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకొని ,నాల కి రిటైనింగ్ వాల్ నిర్మించాం అని ,కాలనీ వరద ముంపుకు గురి కాకుండా శాశ్వత పరిష్కారం చేసి చూపించాం అని అన్నారు. అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరలోనే పూర్తి చేస్తామని, ఆల్విన్ కాలనీ డివిజన్ ను ఆదర్శవంతమైన డివిజన్ గా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు ,మహిళలు, కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు, కాలనీ వాసులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మాదిగలకు అన్యాయం చేస్తున్న కాంగ్రెస్ పార్టీని బొంద పెడతాం

- కాస్యారం శంకర్‌రావు మాదిగ మహాజన్ సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షులు
- సీఎం రేవంత్ రెడ్డి మాదిగ జాతి ద్రోహి
- పార్లమెంట్ ఎన్నికల్లో మూడు ఎస్సి అభ్యర్థుల్లో మాదిగలకు చోటు ఇవ్వకపోవడం కుట్ర
- కాడిగళ్ళ ప్రవీణ్ కుమార్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు



**చేవెళ్ల ఏప్రిల్ 03(ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా గల కులం, దళితుల్లో 75% గల మాదిగ కులానికి పార్లమెంట్ సీట్లలో ఒక్క సీటు కూడా కాంగ్రెస్ కేటాయించకపోవడాన్ని నిరసిస్తూ చేవెళ్ల ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో అంబేద్కర్ పూలే విగ్రహాల ముందు నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమానికి మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షులు కాసియారం శంకర్ రావు మాదిగ, ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు కాడిగళ్ల ప్రవీణ్ కుమార్ మాదిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మాదిగ జాతికి కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో తీవ్ర అన్యాయం చేసిందని రేవంత్ రెడ్డి,మాదిగ జాతి ద్రోహి అని అన్నారు.మూడు ఎస్సీ రిజర్వుడు పార్లమెంట్ స్థానాలు ఉన్న తెలంగాణలో ఒక్కటి కూడా మాదిగలకు ఇవ్వకుండా 25% జనాభా ఉన్న మాలలకు రెండు సీట్లు ఇచ్చి, ఊరుకొక్కరు లేని బైండ్ల కులానికి ఒక సీటు ఇచ్చి 75% జనాభా గల మాదిగలకు మాత్రం సీటు ఇవ్వకుండా ద్రోహం చేసింది కాంగ్రెస్ అని అన్నారు. మాదిగలకు ద్రోహం చేసిన కాంగ్రెస్ పార్టీకి తెలంగాణలో రాజకీయ సమాధి కడతామని అందుకోసం మాదిగలు అంతా ఏకమై కాంగ్రెస్ కు బుద్ధి చెబుతామని హెచ్చరించారు.మాదిగ జాతి అండతో ఎదిగి తన సొంత కులం పట్టించుకోకపోయినా మాదిగల మద్దతుతో ఈ స్థాయికి ఎదిగిన రేవంత్ రెడ్డి మాదిగ జాతికి కృతజ్ఞత చూపకుండా ద్రోహం చేయడం సిగ్గుచేటని అన్నారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో ప్రచారానికి వస్తే రేవంత్ రెడ్డిని మంత్రులను అడ్డుకుంటామని హెచ్చరించారు. కాంగ్రెస్ మాదిగలకు చేసిన అన్యాయానికి నిరసనగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు 10 రోజులపాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బాత్యల శివ శంకర్ మాదిగ, ఎం ఎస్ ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నాని భాను ప్రసాద్ మాదిగ, ఎమ్మార్పీఎస్ చేవెళ్ల మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శి ఊరెంట ప్రవీణ్ కుమార్ మాదిగ, మాలెల్ల శివ ప్రసాద్ మాదిగ, బండ్ల గూడెం శ్రీనివాస్ మాదిగ, శంకర్ పల్లి మండల అధ్యక్షులు చేవెళ్ల మహేందర్ మాదిగ, వెంకటేష్ మాదిగ, బొర్రగణేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి

- వ్యకాసం జిల్లా అధ్యక్షులు పి అంజయ్య
- కూలీలకు క్రమం తప్పకుండా పే స్లిప్పులు ఇవ్వాలి



**యాచారం, ఏప్రిల్ 03 (ప్రజాజ్యోతి):** గతేడాది పనిచేసిన కూలి డబ్బులు నేటికి రాకపోవడంతో కూలీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి అంజయ్య అన్నారు. బుధవారం నందివనపర్తిలో ఉపాధి హామీ పనులు నిర్వహిస్తున్న కూలీలను సందర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అంజయ్య మాట్లాడుతూ.. కూలీలకు క్రమం తప్పకుండా పేస్లిపులు ఇవ్వడం లేదని ఫలితంగా ప్రతి ఏడాది ఒక కూలి వారం డబ్బులు కోల్పోవలసిన పరిస్థితి నెలకొందన్నారు. ఎండలు తీవ్రంగా ఉన్నందున ఉదయం వేళ మాత్రమే పని కల్పించాలని పని ప్రదేశంలో ఎండల తీవ్రత దృష్ట్యా ఓఆర్ఎస్ పాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. గ్రామపంచాయతీలు నీటి సరఫరా చేయాలని అధికారులు ఆదేశించినా నీళ్లు ఎక్కడ సరఫరా కావడం లేదన్నారు. కొలతలు రద్దు చేయాలని, ఫోటో తీసే విధానం తీసివేయాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా కూలీలకు రోజు కూలి రూ. 600లు, ఏడాదిలో 200 రోజులు పని కల్పన, పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయడంతో పాటు కూలీల ఇతర అన్ని సమస్యలు పరిష్కరించాలన్నారు.

# ఎస్ఐ పై దురుసుగా ప్రవర్తించిన ఇద్దరిపై కేసు నమోదు



**చేవెళ్ల ఏప్రిల్ 03(ప్రజా జ్యోతి):** పోలీస్ స్టేషన్లో విధుల్లో ఉన్న ఎస్ఐపై దురుసుగా ప్రవర్తించి విధులకు ఆటంకం కలిగించిన ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదైన ఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్‌లో చోటు చేసుకున్నది. ఎస్ఐ ప్రదీప్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. బుధవారం మండల పరిధిలోని అంతారం గ్రామానికి చెందిన జుట్టు కుమార్ తండ్రి సాయన్న అనే వ్యక్తితో కేసు విషయమై డ్యూటీలో ఉన్న ఎస్ఐ వీర బ్రహ్మంతో మాట్లాడుతుండగా 2 వ తేదీన సాయంత్రం అదే గ్రామానికి చెందిన మాదిగ అనంతయ్య, అతని తమ్ముడు మాదిగ సురేష్ ఇద్దరు జుట్టు కుమార్‌తో నీవు పోలీస్ స్టేషన్కు ఎందుకు వచ్చావని గొడవకు దిగడంతో ఎస్ఐ సద్దుమణిగించే క్రమంలో ఎస్ఐ వీర బ్రహ్మం పైకి వెళ్లి నువ్వేంది మమ్మల్ని అడిగేదని ఎస్సై పైకి వెళ్లడంతో కానిస్టేబుల్ రవి, దయాకర్ బాలసుబ్రమణ్యం వారిని అడ్డుకున్నారు. విధుల్లో ఉన్న ఎస్సై అని చూడకుండా కొట్టడానికి ప్రయత్నించిన విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తులపై పోలీసులు కేసు నమోదు చేశారు.

# మనస్థాపానికి గురై ఓ వ్యక్తి ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య

**(ప్రజా జ్యోతి ఏప్రిల్03/ తలకొండపల్లి)** మనస్థాపానికి గురై ఓ వ్యక్తి ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన తలకొండపల్లి మండల పరిధి పడకల్ గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది పోలీసుల వివరాల ప్రకారం పడకల్ గ్రామానికి చెందిన బొల్లం రమేష్ గత కాలంగా మద్యానికి బానిసై రోజు భార్యతో గొడవ పడుతూ ఉండేవాడు.తేదీ 01-04-2024 నాడు బాగా తాగి భార్యతో గొడవ పెట్టుకోవడంతో భార్య తన తల్లి గారి అయిన చెవులపల్లి గ్రామానికి వెళ్ళింది అప్పటినుంచి ఒక్కడే ఇంట్లో ఉండేవాడు.రెండు రోజుల నుంచి ఇంటి తలుపులు సెటరు తీయకపోవడంతో అనుమానం వచ్చి చుట్టుపక్కల వారిని పిలిచి తలుపులు తెరువగా ఫ్యాన్ కు ఉరి వేసుకుని చనిపోయాడు తన భర్త తాగిన మైకంలో ఉరి వేసుకొని చనిపోయాడు అని ఫిర్యాదు ఇవ్వడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నాం అని తలకొండపల్లి ఎస్సై ఎ. శ్రీకాంత్ తెలిపారు.


# అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీకి బ్యాంక్ ఖాతా ప్రారంభం



**పరిగి, ఏప్రిల్ 03: (ప్రజా జ్యోతి)** అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ నిర్వహణ కొరకు మెప్మా వారి సహకారంతో జాయింట్ అకౌంట్ ను మెప్మా వివో అధికారి చైర్మన్ గా అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయుల సంతకాలతో బ్యాంక్ ఖాతా తెరవడం జరిగింది. పట్టణంలోని మున్సిపల్ పాఠశాలలైన 10 పాఠశాలలకు బుధవారం మండల కేంద్రంలో బ్యాంక్ అకౌంట్లు ఓపెనింగ్ కోసం సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం ఈ అకౌంట్ లో పాఠశాల అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు విడుదల చేస్తుందని, వీటిని మార్గదర్శకం ప్రకారము ఖర్చు చేస్తూ పాఠశాల అభివృద్ధికి పాటుపడతారని బ్యాక్ అకౌంట్ కి చైర్మన్ గా విలేజ్ వివో అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయులు కన్వీనర్ గా ఉంటారని మండల విద్యాధికారి హరిచంద్ర తెలిపారు. ఇకపై పాఠశాలలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా పాఠశాలలో అవసరమైన సదుపాయాలు కల్పించుకునే అవకాశం ఏర్పడుతుందని మండల విద్యాధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఏం గోపాల్, బి కృష్ణారెడ్డి, ఎన్ శంకర్, అంజయ్య, జె కిష్టయ్య కె చారి, వేణుగోపాల్, విజయ్ కుమార్, తస్లీమ్, అంజలయ్య ప్రధానోపాధ్యాయులు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## వేసవిలో మంచి నీటి ఎద్దడి తలెత్తకుండా గ్రామాలలో బోర్ వేల్స్ అన్ని అందుబాటులో ఉండేటట్లు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి



**వికారాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 03(ప్రజా జ్యోతి)** గ్రామాలలో మంచినీటి ఎద్దడి తలెత్తకుండా బోర్ వెల్స్ అన్ని అందుబాటులో ఉండేటట్లు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.బుధవారము సాయంత్రం జిల్లాలో మున్సిపల్,గ్రామీణ ప్రాంతాల్లో త్రాగునీటి సరఫరాకు ఇబ్బంది కలుగకుండా ఉండేందుకు బోరేవెల్స్,చేతిపంపులను మరమ్మతులు చేపట్టే దిశగా మిషన్ భగీరథ అధికారులు, మున్సిపల్ కమిషనర్ లతో కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మంజూరైన పనులన్నింటినీ పెండింగ్ లేకుండా పూర్తి చేయాలని,బోర్ వెల్స్, చేతి పంపులు పనిచేయనట్లయితే పెండింగ్ ఉన్న వాటికీ మరమ్మత్తుల పనులు పూర్తి చేసి వినియోగంలోకి వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ప్రజలకు త్రాగునీరు అందించడంలో అలసత్వం వహించారాదని అన్నారు.ఇప్పటి వరకు ఎన్ని పనులు గ్రౌండ్ అయినవి , ఇంకా చేయాల్సిన వాటిని పూర్తి చేయాలనీ ఆదేశించారు . మిషన్ భగీరథ,పంచాయత్ రాజ్,మున్సిపల్ అధికారులు సమన్వయంతో విధులు నిర్వహిస్తూ మంచినీటి సమస్య తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి సమస్యలు ఉన్న గ్రామాలను గుర్తించి సత్వరమే పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఇప్పటికే మంజూరైన పనులన్నింటినీ పెండింగ్ లేకుండా పూర్తి చేయాలని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ప్రతి మండలం వారిగా వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ టెలికాన్ఫరెన్స్ లో జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు బాబు శ్రీనివాసు, నాగేశ్వరరావు, మిషన్ భగీరథ ఏఈలు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

## దంచి కొడుతున్న ఎండలు కనీస
# సౌకర్యాలకు నోచుకోని ఉపాధి హామీ కూలీలు

- ఉపాధి హామీ కూలీలకు జరగరానిది జరుగుతే ప్రభుత్వ అధికారుల ది ప్రభుత్వానిదే బాధ్యత
- తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం వికారాబాద్ జిల్లా కార్యదర్శి గంటి సురేష్ కుమార్



రాష్ట్రంలో ఎండ తీవ్రత చాలా అధికంగా ఉందని ఉపాధి హామీ కూలి పనులు చేస్తున్న వారికి ప్రభుత్వం కనీస సౌకర్యాలు చేపట్టకపోవడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం వికారాబాద్ జిల్లా కార్యదర్శి గంటి సురేష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎండలు దంచి కొడుతున్న ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలకు కనీస సౌకర్యాలు మంచినీరు , ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఎండ వేడిమికి తట్టుకోలేక సేద తీరడానికి టెంట్లు తదితర సౌకర్యాలను కల్పించకపోవడం శోచనీయమని ఒకవేళ కూలీలకు ఏదైనా జరగరానిది జరుగుతే ప్రభుత్వ అధికారులు, మరియు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సిన ఉంటుందని హెచ్చరించారు. ఉపాధి హామీ కూలీలకు 200 పని దినాలు కల్పించాలని దినసరి కూలీ 600 పెంచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ అధికారులు ఉపాధి హామీ పథకంలో కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన గైడ్లెన్స్ పాటించడం లేదంటూ ఉపాధి హామీ కూలీలకు వసతులు కల్పించకుండా ప్రభుత్వ సొమ్మును అధికారులు దుర్వినియోగం చేస్తున్నారా అని ప్రశ్నించారు. వారం రోజులలోపు ఉపాధి హామీ పనులు నిర్వహిస్తున్న కూలీలకు కేంద్ర ప్రభుత్వం కల్పిస్తున్న కనీస సౌకర్యాలు కల్పించకపోతే ఉపాధి కూలీ పనులు చేస్తున్న కూలీలతో ధర్నా నిరసన కార్యక్రమాలు చేపడతామని కూలీల కొరకు అవసరమైతే అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# బ్రహ్మాండ నాయకుని బ్రహ్మోత్సవం ప్రారంభం

- మొదటి రోజు అంకురార్పణము విశిష్టిత





ఆలయ ధర్మకర్తలు బ్రహ్మాండ నాయకుని బ్రహ్మోత్సవంలో మొదటిరోజు విశిష్టత గురించి తెలియజేస్తూ శ్రీవారి బ్రహ్మోత్సవాలకు శాస్త్రోక్తంగా అంకురార్పణ అంకురార్పణ అనగా ప్రకృతి ఆరాధన, ప్రకృతి అనగా భూదేవి అనగా స్త్రీ, అంటే మన పెద్దలు ఏ పని ప్రారంభించినా ప్రకృతిని ఆరాధించడం ,స్త్రీలను పూజించడం,స్త్రీలను కార్యక్రమంలో పూజ్యనీయులను చేయడం, అనేటువంటి విషయాలను అనాదిగా ఋషులు కూడా వారి ఆగమశాస్త్ర లో క్రమబద్ధం చేయడం,అంటే మన సనాతన హిందూధర్మ శాస్త్ర వ్యవస్థ ఎంత గొప్పదో అర్థమవుతోందన్నారు. శ్రీవారి ఆలయానికి సంభందించిన ఏ కార్యక్రమంలో అయిన, సకల దేవత ప్రీతి కొరకు, ముందుగా శాస్త్రోక్తంగా అంకురార్పణ నిర్వహించలని ఆగమశాస్త్ర వచనం,అత్రి అనే మహర్షి తన 'సమూర్తార్చన అధికరణ' అనే గ్రంథంలో అంకురార్పణ క్రమాన్ని రచించారు అందులో,ముఖ్యంగా చంద్రుడు బీజవృద్ధి కారకుడు,అధిపతి కావున సాయంకాల చంద్రోదయం తరువాత చల్లని సమయంలో ఈ కార్యక్రమ జరుగుతుందన్నారు.అంకురార్పణ లో ప్రధాన ఘట్టాలు, మెదిని పూజ(భూదేవి ఆరాధన)అంకురార్పణ దేవత ఆరాధన,బీజావాపనం.అజస్ర దీపారాదన శ్రీవారి ఆలయంలో స్వామివారి సర్వ సైన్యాధ్యక్షుడైన విశ్వక్సేనుణ్ని సర్వాంగ సుందరంగా అలంకరించి విశేష సమర్పణ చేసి అనంతరం మండపంలో వైయించెపు చేసి ఆలయ మర్యాదలతో సర్వ మంగళ కర సంభారములతో పారువేట మండపం వారకి వెళ్లి, ఉత్సవాలకు ప్రారంభ సూచికగా విష్వక్సేనుల సమక్షంలో ప్రదానాచార్యులు వారు భూమాత అనుగ్రహం కోసం, భూమాతకు విశేషమైన ఆరాధన విధానం అయిన మెదిని పూజ నిర్వహించి,భక్తి శ్రద్ధలతో మంత్రయుక్తంగా (మృణ్మయం)మట్టిని సేకరించి,ఆలయ మర్యాదలతో యాగశాల చేరుకుంటారన్నారు అంకురార్పణ నిర్వహించే ప్రదేశాన్ని ఆవు పేడతో అలంకరించి బ్రహ్మపీఠాన్ని ఏర్పాటుచేస్తారు. ఆ తరువాత బ్రహ్మ, గరుడ, శేష, సుదర్శన, వక్రతుండ, సోమ, శంత, ఇంద్ర, ఇసాన, జయ అనే దేవతలను, అష్టదిక్పాలకులైన ఇంద్రుడు, అగ్ని, యముడు, నిరృతి, వరుణుడు, వాయుదేవుడు, కుబేరుడు, ఈశానతోపాటు మొత్తం 49 మంది అంకురార్పణ దేవతలను ఆవాహన చేసి విశేష ఆరాధన నిర్వహిస్తారని వైఖానస ఆగమంలోని క్రతువుల్లో అంకురార్పణం లేదా బీజవాపనం అత్యంత ముఖ్యమైనది. ఏదైనా ఉత్సవం నిర్వహించే ముందు అది విజయవంతం కావాలని కోరుతూ స్వామివారిని ప్రార్థించేందుకు అంకురార్పణం నిర్వహిస్తారు. వైఖానస ఆగమాన్ని పాటించే కొడంగల్ వెంకటేశ్వర స్వామి దేవాలయం మరియు ఇతర ఆలయాల్లో ఉత్సవాలకు ఒక రోజు ముందు అంకురార్పణం నిర్వహించడం ఆనవాయితీ అని తెలుపుతూ అంకురాలను ఆరోపింపజేసే కార్యక్రమం కాబట్టి ఇది అంకురార్పణం అయింది. అదేరోజు రాత్రి బ్రహ్మోత్సవాలకు నవధాన్యాలతో అంకురార్పణం (బీజవాపనం) జరుపుతారన్నారు విత్తనాలు నాటేందుకు పాలికాది ,రాఖా దేవతలను ఆరాధన చేసి, మట్టి కుండలను వినియోగిస్తారు. ముందుగా భూమాతను ప్రార్దించి తెచ్చిన మట్టితో పాలికలు నింపి చంద్రుడిని ప్రార్థిస్తూ అందులో మంత్రపూర్వకన నవధాన్యాలు ఉంచి మట్టిని కప్పి నీరు, క్షీరం సమర్పిస్తారు,చివరగా సూర్య తేజస్సు కోసం అర్కపత్రాలను(జిల్లేడు ఆకులు)కప్పి సంరక్షిస్తారు . ఈ పాలికలకు కేంద్ర స్థానంలో ప్రధాన కుంభాన్ని ప్రతిష్టించి బ్రహ్మాది దేవతలను ఆవాహన చేసి ,ప్రధాన స్తానం శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని బ్రహ్మ స్థానంలో ఆహ్వానించి,పట్టు వస్త్రాన్ని అలంకరించి, ప్రదానాచార్యులు బ్రహ్మగా ఉండి విశేష ఆరాదనలు ప్రతీ రోజు త్రికాలములు నిర్వహిస్తారు.బీజాలు ఏవైపున దట్టముగా,ఏపుగా వృద్ధి చెందుతాయో ఆ దిక్కున పాడిపంటలు సుభిక్షంగా ఉంటాయి అని భక్తుల ప్రగాఢ విశ్వాసం

**అజస్ర దీపారాధన :**

యాగశాలలో అంకురార్పణ సందర్భంగా అఖండదీపారాధన చేస్తారు. బ్రహ్మోత్సవాలు జరిగే 9 రోజులు ఈ దీపం వెలుగుతూనే ఉంటుంది. అనంతరం ఈ దీపాన్ని గర్భాలయంలో గల దీపంలో ఐక్యం చేస్తారుఈ మొత్తం కార్యక్రమం వేదమంత్రోచ్చారణ, మంగళవాయిద్యాల నడుమ సాగి,చివరిగా మహా మంగలహారతి,తీర్థ ప్రసాద వినియోగంతో మొదటి రోజు కార్యక్రమం పరిసమాప్తం భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి శ్రీవారిని దర్శించుకున్నారన్నారు అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందని తెలియజేశారు.

# వరుసగా నేలకొరకడానికి ఉన్న నాలుగు విద్యుత్ స్తంభాలు

- ఉన్నతాధికారులు ఎప్పుడు స్పందిస్తారో..?



**నవాబుపేట్ ఏప్రిల్ 3 (ప్రజా జ్యోతి)** నేలకొరగడానికి వరుసగా నాలుగు విద్యుత్ స్తంభాలు సిద్ధంగా ఉన్నాయని ప్రజలు అంటున్నారు. నవాబుపేట్ మండల పరిధిలోని గొల్లగూడ గ్రామ ట్రాన్స్ఫార్మర్ దగ్గర విద్యుత్ స్తంభాలు వంగి ఉన్న అధికారులు స్పందించడం లేదని గొల్లగూడ గ్రామస్తులు తెలిపారు. ఒక్క విద్యుత్ స్తంభం నేల మీద పడితే చాలా ఇబ్బందికరంగా ఉంటుంది, కానీ ఇక్కడ నాలుగు విద్యుత్ స్తంభాలు నేల మీద పడటానికి సిద్ధంగా ఉన్నాయని గ్రామస్తులు తెలిపారు. పంట పొలాలలో ఇప్పుడు ఎటువంటి సాగు లేనందున విద్యుత్ స్తంభాలను సరి చేస్తే బాగుంటుందని అంటున్నారు. పొలంలో పంట వేసిన తర్వాత ఈ విద్యుత్ స్తంభాలు నేలపై పడితే పంట నష్టపోవడంతో పాటు ఇబ్బంది తప్పదని గ్రామస్తులు అంటున్నారు. కొన్ని నెలలుగా ఈ సమస్య ఉన్న మరి అధికారులు స్పందించడం లేదని ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి వంగిన విద్యుత్ స్తంభాలను సరి చేయవలసిందిగా గ్రామస్తులు కోరుతున్నారు.

# నమ్మించి మోసం చేసిన రంజిత్ రెడ్డి పట్నం మహేందర్ రెడ్డి

- టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసింది బిజెపి
- తెలంగాణ రాష్ట్రంలో అమలు కాని హామీలు....?
- రాముని మొక్కుదాం బిజెపిని పండబెడదాం
- నికార్సైన అయినా నాయకులకు మాత్రమే రాబోయే రోజుల్లో ప్రాధాన్యత









**వికారాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 03 (ప్రజాజ్యోతి)** వికారాబాద్ జిల్లా కేంద్రంలో బుధవారం నాడు ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరు కావడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... రంజిత్ రెడ్డి పట్నం మహేందర్ రెడ్డి పది సంవత్సరాలు బిఆర్ఎస్ ఆశ్రయంలో ఉండి నమ్మించి మోసం చేయడం జరిగిందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో అమలు కాని హామీలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పబ్బం గడుపుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క తీరు ఈ మూడు నెలల్లోనే ప్రజలకు అర్థమైందని తెలిపారు. ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడంపై ప్రజలలో ఒక స్పష్టత వచ్చిందని తెలిపారు.అందుకే పార్లమెంటు స్థానాలు ఈసారి అధిక మెజార్టీతో బిఆర్ఎస్ గెలుపు ఖాయమన్నారు.గతంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వానికి ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు పోల్చుకునే విషయంలో ఒక స్పష్టత వారిలో ఏర్పడింది అన్నారు.తెలంగాణకు తీవ్ర అన్యాయం చేసింది బిజెపి ప్రభుత్వం అని వ్యాఖ్యానించారు.బిజెపి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి ఒక మెడికల్ కాలేజ్ కూడా ఇవ్వడం చేతకాలేదు కానీ రాష్ట్రానికి రావలసిన వాటిలో తీవ్ర అన్యాయం చేసిందన్నారు. బిజెపి ప్రభుత్వం రాముడిని అడ్డం పెట్టుకొని రాజకీయం చేస్తుందన్నారు.బిజెపి పార్టీకి బుద్ధి చెప్పే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఏకం కావాల్సిన అవసరం ఉందన్నారు. రాముని అందరము మొక్కుదాం మత రాజకీయాలకు పాల్పడుతున్న బిజెపిని పండబెడుదాం అన్నారు.తెలంగాణ స్వరం గలం వినిపించాలంటే టిఆర్ఎస్ తోనే సాధ్యమవుతుందని అందుకు ప్రజలందరూ ప్రస్తుతం ఉన్న పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని ఆలోచించాలని తెలిపారు. ఉద్యమ స్ఫూర్తితో పని చేసిన మెజార్టీ స్థానాలను కైవసం చేసుకుందామని పిలుపునిచ్చారు పదేళ్లపాటు అధికారంలో ఉండి తెలంగాణ రాష్ట్రాన్ని స్వర్ణ యుగం చేసినటువంటి బిఆర్ఎస్ పార్టీ ఒక్కసారి అధికారం కోల్పోగానే వలసలు పదవులు అనుభవించిన ద్రోహులు పార్టీని వీడుతున్నారన్నారు కానీ నికార్సైన కార్యకర్తలు మాత్రం నిటారుగా గులాబీ జెండా పట్టుకొని అడ్డంగా నిలబడ్డారని రాబోయే రోజుల్లో వారికి మాత్రమే ప్రాధాన్యత ఉంటుందని అలాంటి కార్యకర్తలను నాయకులను గుర్తుంచుకుంటామన్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు వికారాబాద్ ప్రాంతానికి దశాబ్దాల కాలంగా సుపరిచితులు వివిధ హొదాలలో ప్రజలకు సేవలందించిన కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజుని కెసిఆర్ గులాబీ జెండాను ప్రతి ఒక్కరూ ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మాజీ మంత్రివర్యులు ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కాసాని జ్ఞానేశ్వర్ వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మోతుకు ఆనంద్ చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ఎమ్మెల్సీ సురభి వానిదేవి బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్

### కాంగ్రెస్ పార్టీసీనియర్ నాయకుడు వెంకటేష్ మహారాజ్





**బషీరాబాద్ ఏప్రిల్ 03 : (ప్రజా జ్యోతి)** రంజాన్ నెల పర్వదినాన్ని పురస్కరించుకొని బషీరాబాద్ మండల కేంద్రంలో జామ మస్జిద్ లో బుధవారం రోజు సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వెంకటేష్ మహారాజ్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలోఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి తనయుడు శివకుమార్ రెడ్డి, కౌశిక్ రెడ్డి, పండ్లు పలాలు తినిపించి ఉపవాస దీక్షలను విరమింపజశారు.ఈ సందర్భంలో సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వెంకటేష్ మహారాజ్, పాల్గొని మాట్లాడుతూ మత సామరస్యానికి ఇఫ్తార్ విందు ఎంతో దోహదం చేస్తుందని, ముస్లిం సోదరులు పవిత్ర రంజాన్ మాసంలో కఠినమైన రోజులు పాటించి ప్రతిరోజూ ప్రార్థనలతో పాటు తరావీ్వ ప్రత్యేక నమాజ్ ఆచరించి సమస్త మానవాళికి శ్రేయస్సు కోరుతారని అన్నారు. రంజాన్ నెలలో సహనం, దానాలు ధర్మాలు చేసి నిరు పేదలు కూడ సంతోషంగా రంజాన్ జరుకునే విధంగా వారికి తమ జకాత్ ఫిత్రాలతో తోడ్పాటును ఇస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో, బషీరాబాద్ మండల్ మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాధవరెడ్డి, శ్రావణ్ కుమార్, నర్సింలు, మల్లప్ప సౌకరి, రజాక్, మునీర్, మైనారిటీ నాయకులు,యువకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### వనపర్తి జిల్లా పెట్రోల్

## పంపులు డీలర్స్ అధ్యక్షులుగా దాడి చంద్రశేఖర్ రెడ్డి



**వనపర్తి టౌన్, ఏప్రిల్ 03 (ప్రజా జ్యోతి):** వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ హాల్ లో పెట్రోల్ పంపుల డీలర్స్ మంగళవారం నూతన కమిటీల ఎన్నిక నిర్వహించారు. అధ్యక్షులుగా దాడి చంద్రశేఖర్ రెడ్డి (వనపర్తి), గౌరవ సలహాదారులుగా కల్వరాజు (ఆత్మకూరు), గౌరవ అధ్యక్షులుగా బుచ్చయ్యశెట్టి (కనిమెట్ట), ఉ పాధ్యక్షులుగా మహేశ్వర్ రెడ్డి, సురేష్ లను ప్రధాన కార్యదర్శిగా ప్రవీణ్ కుమార్ ను, కార్యదర్శిలుగా జగదీష్ ప్రియ సింహ, కోశాధికారిగా రమణ (వనపర్తి) లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు దాడి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే సేవా కార్యక్రమాలకు ప్రతిఒక్కరూ సహకరించాలని కోరారు. సంఘాన్ని బలోపేతం చేయడం పెట్రోల్ డీజిల్ వినియోగదారులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని అన్నారు. రాష్ట్ర కమిటీ ద్వారా సమిష్టిగా కలిసి సమస్యలను పరిష్కరించుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో జమీల్ నరేందర్ రెడ్డి, బిసిరెడ్డి మదన్ మోహన్ రెడ్డి, సతీష్, రంజిత్, రామకృష్ణ, కృష్ణారెడ్డి, సూర్య, కమల్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ప్రభుత్వం ఎన్నో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తెచ్చారు

### – వనపర్తి బిజెపి పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము



**వనపర్తి టౌన్, ఏప్రిల్ 03 (ప్రజా జ్యోతి):** వనపర్తి జిల్లా పార్టీ కార్యాలయంలో బుధవారం వనపర్తి పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం నుండి లబ్ధి పొందిన లబ్దిదారులతో నాబార్ద్ సంపర్క్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి బిజెపి జిల్లా అధ్యక్షుడు డి నారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వనపర్తి టౌన్ లో దాదాపు 7 వేలమంది, అసెంబ్లీ 9 మండలాల పరిధిలో వేల మంది కేంద్ర ప్రభుత్వ నాబార్ద్ సంపర్క్ అభియాన్ లబ్ధి పొందినారని తెలిపారు. లక్షల మంది లబ్దిదారులకు ఆయుష్మాన్ భారత్, ఉజ్వల సిలిండర్, ఆవాస్ యాజన, కిసాన్ నిధి, పెన్షన్లు, మహిళా సంఘాలకు కేంద్ర ప్రభుత్వమే రుణాలు ఇచ్చిందనీ పేర్కొన్నారు. పీఎం విశ్వకర్మ కింద తెలంగాణ రాష్ట్రంలో లక్ష నుండి మూడు లక్షల రూపాయలు 18 కులాల కుల వృత్తుల వారికి దాదాపు లక్షల మంది అప్లై చేశారని అన్నారు. నరేంద్ర మోడీ ఎన్నో ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తెచ్చారని, ప్రజలను కాపాడడానికి నరేంద్ర మోడీకి ఓటు వేయాలని నాగర్ కర్నూల్ పార్లమెంటు అభ్యర్థి భరత్ ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ ఇన్చార్జ్ రాష్ట్ర ఓబిసి అధికార ప్రతినిధి బి శ్రీశైలం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, బిజెపి ఉ పాధ్యక్షులు బండారు కుమారస్వామి, పార్లమెంటు కో– కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్, 64 బూతుల కార్యకర్తలు పాల్గొన్నారు.

## మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ విజయవంతంగా పూర్తి

### – జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్



**వనపర్తి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 03(ప్రజా జ్యోతి):** పార్లమెంటు ఎన్నికల నిర్వహణకు ఈవీఎంలు, వీ వీ ప్యాట్ల మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం నగేష్, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లాలోని 296 పోలింగ్ స్టేషన్లు, 11 ఆగ్జిలరి పోలింగ్ కేంద్రాలకు అవసరమైన ఈవీఎంలు, వీ వీ ప్యాట్ల ను మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించి ఎంచుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ మానవ ప్రమేయం లేకుండా పారదర్శకంగా, స్వేచ్ఛగా మరియు నిష్పక్షపాతంగా ఎన్నికలను నిర్వహించేందుకు కంప్యూటర్ ద్వారా ర్యాండమైజేషన్ చేసి ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు కంట్రోల్ యూనిట్లు 125 శాతం, బ్యాలెట్ యూనిట్లు 125 శాతం వివిప్యాట్ లు మాత్రం 140 శాతం తీసుకోవడం జరిగిందని తెలిపారు. దీనిప్రకారం ప్రస్తుతం ఈ.వి.యం గోదాం లో నుండి 383 బ్యాలెట్ యూనిట్లు, 383 కంట్రోల్ యూనిట్లు 429 వివిప్యాట్ లను ఎంచుకొని పార్లమెంట్ ఎన్నికలకు ఎ.ఆర్.ఒ అయిన యం. నగేష్ అదనపు కలెక్టర్ రెవెన్యూ కు అప్పగిస్తున్నట్లు తెలిపారు.మొదటి ర్యాండమైజేషన్ తర్వాత ఎంచుకున్న %జుఎవీ%ల జాబితా రాజకీయ పార్టీలకు అందజేసారు.మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి కావడంతో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ ప్రక్రియ జిల్లాలో ప్రారంభమైనట్లు కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం నగేష్, ఎలక్షన్ సెక్షన్ సూపరింటెండెంట్ రమేష్ రెడ్డి, కిషన్ నాయక్, రాజకీయ పార్టీల ప్రతినిధులు బి.ఆర్.ఎస్ నుండి సయ్యద్ జమీల్,కాంగ్రెస్ నుండి వేనాచారీ, టి.డి.పి కే. శంకర్, సి.పి యం నుండి యం. పరమేశ్వరా చారి, బి.జే.పి. నుండి డి. ప్రవీణ్, యం. ఐ .యం నుండి యం. ఎ రహీమ్, సి.పి. ఐ (యం. ఎల్,) డి. గణేష్ తదితరులు పాల్గొన్నారు.

### కొనుగోలు కేంద్రాల్లో రైతులకు

## పూర్తి స్థాయిలో మౌళిక సదుపాయాలు కల్పించాలి

### – జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



**వనపర్తి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 03(ప్రజా జ్యోతి ):** వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు పూర్తి స్థాయిలో మౌళిక సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు.బుధవారం ఉ దయం గోపాలపేట మండల పరిధిలోని ధనసింగ్ తండాలో నెలకొల్పిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ రెవిన్యూ ఎం నగేష్, ప్రత్యేక అధికారి లక్ష్మి బాయి తో కలిసి ప్రారంభించారు.కొనుగోలు కేంద్రం వద్ద మౌలిక సౌకర్యాలను పరిశీలించారు.గన్నీ బ్యాగులు, తేమ కొలిచే యంత్రాలు, వేయింగ్ మెషీన్లు సరిపడా అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు.అధిక సంఖ్యలో హమాలీలను నియమించుకోవాలని,వెన–ంవెంటనే ధాన్యం కేటాయించిన మిల్లులకు తరలించేవిధంగా పక్కా ప్రణాళికతో పర్యవేక్షణ జరపాలని సూచించారు.ఆరుగాలం శ్రమించి పంట సాగు చేసిన అన్నదాతలు ఎట్టి పరిస్థితుల్లోనూ నష్టపోకుండా కనీస మద్దతు ధర కల్పించి పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చే రైతులకు తాగు నీరు, చలువ నీడ సహా ఒ .ఆర్.ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుకోవాలనీ చెప్పారు .ఈ కొనుగోలు కేంద్రానికి ఎంత ధాన్యం రావచ్చుని ఇంచార్జి ని ఆరా తీయగా 20 వేల బస్తాలు రావచ్చుని అంచనాగ తెలిపారు.అనంతరం తండాలో తాగునీటి సరఫరా పై పంచాయతీ సెక్రటరీ ని వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఎట్టి పరిస్థితుల్లో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలని ముందుగానే ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని సూచించారు.ఎమ్మార్వో శ్రీనివాసులు, యం.పి. వో. హుస్సేనప్ప, పంచాయతీ కార్యదర్శి బాలరాజు, వ్యవసాయ అధికారులు, పి పి సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వెంకటంపల్లిలో పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన ఎమ్మెల్యే



**వనపర్తి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 03 (ప్రజా జ్యోతి):** ఖిల్లా ఘనపురం మండలం వెంకటంపల్లి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలను బుధవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. ఆయన పాఠశాల విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులతో మాట్లాడారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించాలని సూచించారు. ఆయనతో పాటు మాజీ ఎంపీపీ క్యామ వెంకటయ్య, మాజీ సర్పంచ్ రామాంజనేయులు, మాజీ మండల అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, శ్యామ్, పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలపై భారాస నేతలు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అక్రమ కేసులా..!

– కాంగ్రెస్ పాలనలో కరువు, విద్యుత్ సమస్యలు – భారాసను భారీ మెజార్టీతో గెలిపించాలి

– పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో డా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మాజీ మంత్రి





**వనపర్తి టౌన్, ఏప్రిల్ 03 (ప్రజా జ్యోతి):** రాబోయే పార్లమెంటు ఎన్నికలు వంద రోజుల అబద్దాల కాంగ్రెస్ ప్రభుత్వం, పదేళ్లు నిజమైన పాలన అందించిన భారాస ల మధ్య జరిగే ఎన్నికలని, ఈ ఎన్నికల్లో భారాస విజయం ఖాయమని నాగర్ కర్నూలు పార్లమెంట్ భారాస అభ్యర్ధి డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ధీమా వ్యక్తం చేశారు. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పార్టీ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అసెంబ్లీ ఎన్నికల్లో అబద్ధపు హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ను నమ్మి ఓట్లేసిన ప్రజలు వంద రోజుల్లోనే మోసపోయారన్నారు. గత పదేళ్లు తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వాన్ని ప్రజలు ఇప్పుడు కోరుకుంటున్నారని తెలిపారు. రైతులు కష్టాల్లో ఉంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టించుకోవడంలేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపక్ష పార్టీ నేతలను బెదిరించి కాంగ్రెస్ లో చేర్చుకుంటున్నారని మండిపడ్డారు. ఇచ్చిన హామీలపై భారాస నేతలు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో కరెంట్ కోతలు ఉన్నాయన్న ఆయన సాగునీరు అందక పంటలు ఎండిపోయి రైతులు చావు అంచుల్లోకి వెళ్తున్నారని అవేదన చెందారు. గతంలో ఎంపీ, ఎమ్మెల్యేగా పనిచేసిన మల్లు రవి ఈ ప్రాంతానికి చేసిన అభివృద్ధి ఏమిటో చూపించాలని డిమాండ్ చేశారు. భారాస ఎంపీగా గెలిచి పార్టీ మారిన రాములు ఐదేళ్లలో పార్లమెంటులో అడిగిన ప్రశ్నలు కేవలం ఆరు మాత్రమేనన్నారు. ఆయన కుమారుడిని బిజెపి ఎంపీగా గెలిపిస్తే 600 ప్రశ్నలు అడుగగలడానని ఎద్దేవా చేశారు. అధికార పార్టీ నేతలు భారాస నాయకులను ఎన్ని ప్రలోభాలు పెట్టినా, బెదిరింపులకు పాల్పడినా రానున్న లోక్ సభ ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేసి పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నేతలను భయభ్రాంతులకు గురి చేసి, కాంగ్రెస్ లో చేర్చుకుంటూ భారాసను ఖాళీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనడమంటే తెలంగాణ ఉద్యమ కారులను అవమానించడమేనన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య కేవలం రెండు శాతం ఓట్లేనని తెలిపిన ఆయన కాంగ్రెస్ నాయకులు అధికారం రాగానే ఎగిరెగిరి పడుతున్నారని విమర్శించారు. ప్రజలు ఇచ్చిన తీర్పును శిరసావహించి, ప్రతిపక్ష హోదాలో ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చిన ప్రకటించినా ఇంతవరకు అమలు కాలేదన్నారు. మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ నాయకులుఅధికారం అండతో బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. బెదిరింపులకు కార్యకర్తలు ఎవరు భయపడాల్సిన అవసరం లేదన్న ఆయన కార్యకర్తలపై పోలీసులు పెట్టే అక్రమ కేసులపై అవసరమైతే నల్ల కోట్లు తొడుక్కొని కోర్టుల్లో వాదించేందుకు తాను, మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి సిద్ధంగా ఉన్నామని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సంక్షేమ గురుకులాల కార్యదర్శిగా గత ప్రభుత్వ హయాంలో ఎంతో మంది పేద పిల్లలను కార్పోరేట్ స్థాయిలో సంక్షేమ గురుకులాల్లో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో విద్యను అందించేలా కృషి చేశారని తెలిపారు. బీజేపీ, కాంగ్రెస్ లను చిత్తుగా ఓడించి నాగర్ కర్నూల్ లో లో భారాస అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ సన్నాహక సమావేశంలో రాష్ట్ర గిడ్డంగుల మాజీ చైర్మన్ రజిని సాయి చంద్, పార్టీ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, నాయకులు అభిలాశ్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మారెడ్డి, మాజీ జెడ్పిటిసి భీముడు పలువురు జడ్పీటీసీ, ఎంపీటీసీలు, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## క్రీడలు స్నేహభావానికి ప్రతీకలు

– ఓపెన్‌టు ఆల్ క్రికెట్ పోటీలను ప్రారంభించిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి

**వనపర్తి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 03 (ప్రజా జ్యోతి):** క్రీడలు స్నేహభావానికి ప్రతీకలని క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శరీర దేహదారుఢ్యం పెంపొందుతోందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు. వనపర్తి జిల్లా పెద్ద మందడి మండలం దొడగుంటపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ కుప్పి రెడ్డి వరలక్ష్మి కుమారులు అశోక్ రెడ్డి, ప్రేమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో తన తండ్రి కీర్తిశేషులు కుప్పి రెడ్డి చంద్రారెడ్డి స్మారకార్థం నిర్వహిస్తున్న ఓపెన్ టు ఆల్ క్రికెట్ పోటీలను బుధవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉన్నత విద్యతో పాటు క్రీడలపై కూడా దృష్టి సారించాలని క్రీడలతో అంతర్జాతీయ సాయి గుర్తింపును పొందవచ్చునని వారు పేర్కొన్నారు. గెలుపు ఓటములు సహజమని క్రీడాకారులు క్రీడలను స్ఫూర్తిదాయకంగా తీసుకుని ఎలాంటి సమస్య లేకుండా క్రీడ పోటీలను కొనసాగించాలని వారూ సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్ద మందడి ఎంపీపీ రఘు ప్రసాద్, ఎంపిటిసి సాయి భార్గవి, రాజశేఖర్ శెట్టి, దామోదర్, మాజీ సర్పంచ్ రాధాకృష్ణ, సిద్ధయ్య, నాయకులు, కొత్రపాటి సుదర్శన్, శేఖర్ రెడ్డి, గట్టు యాదవ్ తిరుపతి రెడ్డి, నరసింహారెడ్డి, యువకులు భాస్కర్ రెడ్డి, కురుమూర్తి, రాజ వర్ధన్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

– ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్య సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉండాలి

– జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్



**వనపర్తి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 03(ప్రజా జ్యోతి):** ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్య సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉండి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు. బుధవారం గోపాల్ పేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, అదనపు కలెక్టర్ ఎం నగేశ్ తో కలిసి ఆకస్మికంగా సందర్శించారు. ఆరోగ్య కేంద్రంలో రికార్డులను పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స కై వచ్చిన రోగులను ఆసుపత్రి పనితీరుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి ప్రతిరోజు రోగులు ఎంతమంది వస్తున్నారు. ఇన్ పేషంట్స్ వారి గురించి వాకబు చేశారు. తదుపరి ఫార్మసీ స్టోర్ ఇన్ స్పెక్షన్ చేయడం జరిగింది. అత్యవసర మందుల నిల్వలు సరిగా మైంటైన్ చేయాలని సూచించారు. ఆస్పత్రికి వచ్చిన రోగులకు ల్యాబ్ లో పరీక్షలు చేసిన అనంతరం రిపోర్టులు సకాలంలో అందజేయాలని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రసవం కోసం వచ్చిన మహిళను ఆరోగ్యం గురించి, వైద్య సౌకర్యల గురించి ఆరా తీశారు. వైద్య సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండి ప్రజలకు వైద్యం అందించాలని సూచించారు. ఆరోగ్య కేంద్రం లోని గదులన్నీ పరిశీలించి పరిశుభ్రత పాటించాలని ఆదేశించారు. వేసవిలో వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మందులు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు.

**తాగునీటి సరఫరాపై తహశీల్దార్ కార్యాలయంలో ఆరా**

మండలంలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. గోపాల్ పేట తహశీల్దార్ కార్యాలయంలో తాగు నీటి పై సమీక్ష నిర్వహించారు. ప్రజలకు తాగునీటి ఇక్కట్లు దరి చేరకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. తాగునీటి డిమాండ్, సరఫరాకు సంబంధించిన వివరాల్ని ఎంపీవోతో అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో మిషన్ భగీరథ నీటికి కొరత ఉన్న సమయంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.

**గోపాల్ పేట మిషన్ భగీరథ పంప్ హౌజ్ సందర్శన**

గోపాల్ పేట మండల పరిధిలోని మిషన్ భగీరథ పంప్ హౌజ్ ను కలెక్టర్ సందర్శించారు. పంప్ హౌజ్ లో వాటర్ ట్రీట్ మెంట్ సక్రమంగా జరుగుతుందా లేదా అని ఆరా తీశారు. ప్లాంట్ (డబ్ల్యూటీపీ) ని పరిశీలించారు. పంప్ హౌజ్ కు విద్యుత్ సరఫరా సక్రమంగా వస్తుందా లేదా అని ప్రశ్నించారు. కలెక్టర్ వెంట డీడబ్ల్యూవో లక్ష్మీబాయి, ఎమ్మార్వో శ్రీనివాసులు, ఎస్ ఈ జగన్ మోహన్, ఈఈ మేఘా రెడ్డి, ఏఈలు, ఉప జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి శ్రీనివాసులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు క్రిష్ణ కుమారి, మమత తదితరులు ఉన్నారు.

### మాదిగలను అవమానించిన కాంగ్రెస్

## పార్టీని వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో భూస్థాపితం చేస్తాం

– కొమ్ము చెన్నకేశవులు మహాజన్ ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు



**వనపర్తి టౌన్, ఏప్రిల్ 03 (ప్రజా జ్యోతి):** పార్లమెంటు సీట్లలో కాంగ్రెస్ పార్టీ మాదిగలకు తీవ్ర అన్యాయం చేసిందని నిరసిస్తూ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా విగ్రహం దగ్గర నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో కొమ్ము చెన్నకేశవులు మహాజన్ ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు, గంధం గట్టయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సమన్వయకర్త, గంధం లక్ష్మయ్య మాదిగ, మహాజన సోషలిస్ట్ పార్టీ ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పార్లమెంట్ సీట్లలో తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీలకు మూడు సీట్లు ఉంటే రాష్ట్రంలోనే అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు ఒక్క సీటు కూడా ఇవ్వకుండా రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మాదిగలకు ద్రోహం చేసిందని, రేవంత్ రెడ్డి మాలలకు భయపడి తన ముఖ్యమంత్రి సీటును కాపాడుకోవడం కోసం మాలల మాట వింటూ మాదిగలకు అన్యాయం చేస్తున్నాడని అన్నారు. దళితుల్లో 20% గల్ల మాలలకు రెండు సీట్లు కేటాయించి ఊరుకొక్కరు లేని బైండ్ల కులానికి ఒక సీటు ఇచ్చిన రేవంత్ రెడ్డి దళితుల్లో 75% గల మాదిగలకు ఒక్క సీటు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ లో ఐదు శాతం జనాభా కలిగిన తమ రెడ్డి కులానికి ఆరు సీట్లను కేటాయించుకున్న రేవంత్ రెడ్డి 12 శాతం జనాభా గల మాదిగలకు ఒక్క సీటు ఇవ్వకుండా ద్రోహం చేశాడని అన్నారు. మాదిగల మద్దతుతోనే నేను ఈ స్థాయికి ఎదిగిన అని, నా సొంత కులం నన్ను పట్టించుకోకపోయినా మాదిగలు మాత్రం నా ప్రతి ఎదుగుదలలో వెన్నంట ఉన్నరని అనేక వేదికల మీద మాట్లాడిన రేవంత్ రెడ్డి ఇప్పుడు మాదిగలకు అవకాశాలను ఇవ్వకుండా అవమాన పరుస్తూ నమ్మకద్రోహానికి పాల్పడ్డాడని అన్నారు. మాదిగలకు ద్రోహం చేసిన పార్టీలన్నీటిని భూస్థాపితం చేశామని కాంగ్రెస్ పార్టీకి కూడా అదే గతి పడుతుందని హెచ్చరించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని ఓడించడం కోసం మాదిగలమంతా ఏకమవుతామని అన్నారు. ఒక్క సీటు కూడా కేటాయించని కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి వైఖరికి నిరసనగా పది రోజుల పాటు నిరసన కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో ములకలపల్లి పరశురాముడు మాదిగ, ఎం ఎస్ ఎఫ్ వనపర్తి జిల్లా అధ్యక్షులు, గౌరీపాగ లక్ష్మయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ ఘనపూర్ మండల అధ్యక్షులు, పవన్ కళ్యాణ్ మాదిగ, గోపాల్పేట ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్, బండారి విష్ణు మాదిగ ఎమ్మార్పీఎస్ విపనగండ్ల మండల కో కన్వీనర్, ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

